నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
గురువారం 2, నవంబర్ 2023 | 16 పేజీలు

## ఎన్నికలలో నిర్వహణలో పిఓ ఏపీఓల పాత్ర చాలా కీలకమైనది

: జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్

9లో...



# నామినేషన్ల ప్రక్రియకు ఏర్పాట్లు

- జిల్లాలో 1201 పోలింగ్ కేంద్రాలు
- ప్రత్యేక పోలింగ్ కేంద్రాల ఏర్పాటు
- జిల్లాకు పారామిలటరీ బలగాలు
- పోస్టల్ బ్యాలెట్ అవకాశం
- సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి

వివరాలు 2లో..





ప్రభాతవార్త సూర్యాపేట: రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో భాగంగా ఈనెల 3నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈమేరకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. పోలింగ్ కేంద్రాలతో పాటు ప్రత్యేక పోలింగ్ కేంద్రాలు కూడా ఏర్పాటు చేశారు. వృద్ధులు, వికలాంగులకు పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పించారు. జిల్లాకు పారామిలటరీ బలగాలను కూడా రప్పించారు. పోలీస్ సిబ్బంది, పారామిలటరీ బలగాలు ఎన్నికల సందర్భంగా కవాతులు కూడా నిర్వహిస్తున్నారు. జిల్లా, అంతర జిల్లా సరిహద్దులు గట్టి నిఘా ఏర్పాటు చేసి వాహనాలను తనిఖీ చేసి ఏలాంటి ఆధారాలు లేని పైకం, బంగారం తదితర వస్తువులను పట్టుకుని సీజ్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉంటూ ఎన్నికలు పక్బడ్బందీగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తుంది. సూర్యాపేట జిల్లాలో 23మండలాలు ఉన్నాయి.



## చింతపల్లి మండలంలో ప్రజలకు ఆధార్ అవస్థలు



చింతపల్లి ప్రభాతవార్త : ప్రస్తుత తరుణంలో అన్నింటికీ ఆధార్ ఆధారమైంది. ఆధార్ దిగి పదేళ్ల దాటిన వారు నవీకరించుకోవాలని అధికారులు సూచించారు. దీంతో ప్రజలంతా కార్డు నవీకరణపై దృష్టి సారించారు. ప్రభుత్వ పథకాల లబ్ధి పొందేందుకు ఆధార్ కార్డు కీలకం, పింఛన్లు, రేషన్కార్డులు, విద్యా సంస్థల్లో ప్రవేశాలు, బ్యాంకు ఖాతాలు, కల్యాణలక్ష్మీ, షాదీముబాకర్, సీఎం సహాయనిధి, రైతుబంధు, రైతు భీమా వంటి పథకాలకు ఆధార్ తప్పనిసరి. చాలామంది చిరునామా, ఫోన్ నెంబర్ల వివరాలను అప్డేట్ చేయించుకోలేదు. పింఛన్లు, రేషన్ రాని వారు వేలిముద్రలను, ఫోన్ నెంబర్లను నవీకరించుకునేందుకు ఆధార్ కేంద్రాలకు వరస కడుతున్నారు.

- వేకువజామున 5 గంటల నుండే పడిగాపులు
- 34 గ్రామపంచాయతీలకు ఒక్కటే ఆధార్ సెంటర్
- ప్రజల ఇబ్బందులను పట్టించుకొని అధికారులు

2లో..

## నామినేషన్ల స్వీకరణకు పకడ్బంది ఏర్పాట్లు

- అభ్యర్థితో పాటు నలుగురికి అవకాశం..
- అభ్యర్థులకు ఫెసిలిటేషన్ సెంటర్లు..
- కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఎస్ వెంకట్రావు

ప్రభాతవార్త సూర్యాపేట : నాలుగు నియోజకవర్గాల ఆర్వో కార్యాలయాలలో నామినేషన్ల స్వీకరణకు పొగడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి వెంకట్రావు తెలిపారు. బుధవారం జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే, జిల్లా ఆదనపు కలెక్టర్ సిహెచ్ ప్రియాంకతో కలిసి వెబేక్స్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆర్వోలు, ఏఆర్వోలు, పోలీసు సిబ్బందితో నామినేషన్స్ స్వీకరణ ఏర్పాట్లపై కాన్ఫరెన్స్ నిర్వహించారు.

2లో...

# నామినేషన్ల ప్రక్రియకు ఏర్పాట్లు

మొదటి పేజీ తరువాయి

1201పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటితో పాటు ప్రత్యేక పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. జిల్లాలో 316 సమస్యాత్మక కేంద్రాలను గుర్తించి ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టారు. జిల్లాలో 1201 పోలింగ్ కేం ద్రాలు ఉండగా 50శాతం కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. పోలింగ్ సందర్భంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. 76సెక్షన్‌ల పారామిలటరీ బలగాలు జిల్లాకు చేరాయి. జిల్లా పోలీస్ సిబ్బందితో పాటు పారామిలటరీ బలగాలు కూడా ఎన్నికల విధులను నిర్వహించనున్నారు. అంతేకాకుండా ఫ్లయింగ్ స్క్వాడ్స్, స్టాటిక్ సర్వేలైన్‌టీంలు, మండలానికో ఎంసిసి టీం ఏర్పాటు చేశారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను సిద్ధం చేశారు. జిల్లాలో బ్యాలెట్ యూనిట్ 2435, కంట్రోల్ యూనిట్‌లు 1811, వివిప్యాడ్స్ 1863 ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. జిల్లాలో కోదాడ, హుజూర్‌నగర్, సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాలు ఉన్నాయి. ఈవిఎంలను ర్యాండమైజేషన్ పూర్తి చేసి నియోజకవర్గ కేంద్రాలకు పంపారు. ఎన్నికల సిబ్బందిని నియమించి శిక్షణ కూడా ఇస్తున్నారు. ఎన్నికల్లో ప్రలోభాలను నివారించేందుకు చర్యలు చేపట్టారు. నగదు, విలువైన వస్తువులు అక్రమ రవాణాపై నిఘా ఉంచారు. జిల్లా, అంతరజిల్లా సరిహద్దుల్లో చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. పోలీస్‌శాఖ అధికారులు, ఎన్నిలక యంత్రాంగం చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు నిర్వహిస్తూ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై చర్యలు చేపట్టారు. రాజకీయ పార్టీల అభ్యర్థులు, రా ్యలీలు, సభలు నిర్వహిస్తే తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని పోలీస్ అధికారులు ఆదేశించారు. బస్టాండ్‌ల్లో కూడా తనిఖీలు చేస్తున్నారు. జిల్లాలో రౌడీషీటరులను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టారు. పోలింగ్ కేంద్రాల వద్ద అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, సమస్యాత్మక కేంద్రాలు, గ్రామాలను గుర్తించి జాగ్రత్తలు తీసుకుంటున్నారు. సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెట్టేవారిపై ప్రత్యేక దృష్టిసారించారు. ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా, ప్రజలను రెచ్చగొట్టేలా పోస్టులు చేస్తే చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారులు హెచ్చరించారు. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో మరింత కట్టుదిట్టమైన చర్యలు చేపట్టనున్నారు.

# నామినేషన్ల స్వీకరణకు పకడ్బందీ ఏర్పాట్లు

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ 3 నుండి అసెంబ్లీ ఎన్నికల కొరకు నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుందని తెలిపారు. నామినేషన్ల ప్రారంభ రోజు నుండి ముగిసేవరకు ఆర్వో కార్యాలయంవద్ద 100 మీటర్ల వరకు మార్కింగ్ చేయాలని తెలిపారు. ఆర్వో కార్యాలయాలలో నామినేషన్ పక్రియ మొత్తం వీడియో రికార్డింగ్ చేయాలని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థుల సమర్పించిన నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా ముందే పరిశీలించాలని కలెక్టర్ అన్నారు. హెల్ప్ డెస్క్ కూడా ఏర్పాటు చేయాలన్నారు. నామినేషన్స్, అఫిడవిట్ పత్రాలను మేనొయువర్ క్యాండిడెట్ కెవైసి యాప్ నందు అప్లోడ్ చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, ఆర్వోలు వీర బ్రహ్మాచారి, జగదీశ్వర్‌రెడ్డి, సూర్యనారాయణ, డీఎస్పీ నాగభూషణం, రాములు, తాసిల్దారులు, ఎలక్షన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# చింతపల్లి మండలంలో ప్రజలకు ఆధార్ అవస్థలు

మొదటి పేజీ తరువాయి

ముఖ్యంగా రేషన్ కార్డు లబ్ధిదారులు తప్పనిసరిగా ఈ-కేవైసీ చేయించుకోవాలంటూ పౌరు సరఫరాల ఆధార్ అప్డేట్ చేసుకకోవాలని కేంద్రం అదేశాలివ్వడంతో చింతపల్లి మండలంలోని కుర్మేడు ఆధార్ కేంద్రం వద్ద ప్రజలు వేకువ జామున 5 గంటల నుండే పడిగాపులు కాస్తున్నారు. చింతపల్లి మండలంలో ఆధార్ నమోదు కేంద్రాలు జనాలకు చుక్కలు చూపిస్తున్నాయి. ఉదయం వెళితే సాయంత్రానికి పని పూర్తవుతుందో లేదో చెప్పలేని పరిస్థితి. చిన్నపిల్లలు, వృద్ధులతో కలిసి వెళ్లారు, పస్తులతో నిల్చోవలసి వస్తుంది. మండలంలోని 34 గ్రామపంచాయతీలకు చింతపల్లి మండల కేంద్రంలో కుర్మేడు గ్రామంలో ఆధార్ సెంటర్‌లు ఉండగా, చింతపల్లిలో ఆధార్ సెంటర్‌ను సస్పెండ్ చేసి సంవత్సరాలు గడుస్తున్నా వేరొక ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయకపోవడంతో ఒకే కేంద్రం వద్ద ప్రజలు రోజుకు వందల సంఖ్యలో బారులు తీస్తున్నారు. ఆన్లైన్‌లో స్లాబ్ లభించడానికి రోజుకు 50 నుండి 60 టోకెన్లు ఇస్తున్నారు. ఇంత తిరిగినా సర్వర్ డౌన్ సమస్యలు తలెత్తడంతో మళ్ళీ పరిస్థితి మొదటికొస్తుందని జనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఆధార్ కేంద్రానికి వెళ్లే వారికి వృద్ధులు చిన్న పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈరోజుల్లో ఆధార్ ప్రతిదానికి తప్పనిసరి కావడంతో ప్రజా శ్రేయస్సుతో ఆలోచించి ఆధార్ కేంద్రాల సంఖ్య పెంచి, ప్రజలందరికీ సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. ఆధార్ కేంద్రాల వ్యక్తుల వివరణ కోరగా, ఆధార్ నమోదు కేంద్రాలు కేవలం చింతపల్లి మండలంలో ఒక్కటి మాత్రమే ఉండటంతో మండల జనాబాకి తోడు రంగారెడ్డి జిల్లా మూడుగుల మండలం నుండి కూడా వందల సంఖ్యలో ప్రజలు రావడంతో వారికీ అనుగుణంగా ఆధార్ సెంటర్‌లు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్న మాట వాస్తావమే. మాకు సాధ్యమైనంత వరకు సేవలు అందిస్తూనే ఉన్నాం, ప్రతిరోజు 200పైగా అప్డేట్ కోసం దరఖాస్తులు వస్తున్నాయి. మాకు ఉదయం 9 గంటల నుండి 6 గంటల వరకే ఆధార్ ఆన్లైన్ అందుబాటులో ఉంటుంది. కానీ మేము 50 నుండి 60 మాత్రమే చేయగలుగుతున్నాం. అదనంగా అరగంట సేవలు కలిపిస్తే ఇంకా దరఖాస్తులు పూర్తి చేస్తాం. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి మండలంలో ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చచేసి ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ఆర్‌ఓ కార్యాలయాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ అపూర్వరావు



**చండూరు, 1నవంబర్, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర శాసన సభ ఎన్నికల్లో భాగంగా నవంబర్ 3నుంచి అభ్యర్థుల నామినేషన్ స్వీకరణ సందంర్భంగా బుధవారం జిల్లా ఎస్పీ కె. అపూర్వరావు ఆర్‌వో కార్యాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నామినేషన్ స్వీకరణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో అభ్యర్థులు నామినేషన్‌లు వేసుకునేలా పటిష్ట బద్రతా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలన్నారు. ఆమె వెంట మునుగోడు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ,ఆర్డీవో దామోదర్‌రావు, తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, సిఐ వెంకట్, ఎస్ఐ సురేష్ పాల్గొన్నారు.

# ఆదరిస్తే మరింత అభివృద్ధి చేస్తా..

## నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కట్టంగూర్, నవంబర్ 1 ప్రభాతవార్త మండలంలోని పామన్‌గుండ్ల, ఎరసానిగూడెం గ్రామాల్లో నకిరేకల్ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఇంటింటికీ తిరిగి కారుగుర్తుకు ఓట్లు వేయాలని అభ్యర్ధించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమన్నారు. కాంగ్రెస్‌పార్టీ నేతల కల్లబొల్లి మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని, ప్రజాసంక్షేమమం కోసం పనిచేసే బిఆర్ఎస్ ఎన్నికల్లో గెలిపించుకోవాలన్నారు. ఆంధ్రా పాలకుల పాలనలో దగాపడ్డ తెలంగాణను సీఎంకేసీఆర్ తొమ్మిదేండ్లలోనే బాగు చేశారన్నారు. ప్రజలను వంచించిన ప్రభుత్వాలు కావాలా ప్రజల గౌరవంగా బతికేలా పనిచేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం కావాలో ప్రజలు తేల్చుకోవాల్సిన సమయం వచ్చిందన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ నియజకవర్గం అభివృద్ధిలో ఆదర్శంగా ఉంచానని, గ్రామాల్లో ప్రతి ఇంటికీ ప్రభుత్వ పథకం అందిందని అందుకోసం కారు గుర్తుకే ఓటు వేయాలన్నారు. అబద్దపు ప్రచారంతో కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఊర్లలోకి తిరుగుతున్నారని వారికి పాలన అందిస్తే తెలంగాణ రాష్ట్రం అంధకా రంలోకి వెళ్తుందన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటిసి తరాల బలరామ్, బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్ష, కార్యదర్శులు ఊట్కూరి ఏడుకొండలు, వడ్డె సైదిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నూక సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, సర్పంచులు వడ్డె సైదిరెడ్డి, సిరిగిరెడ్డి వినోదాశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీలు పాలడుగు హరికృష్ణ, ఎడ్ల పురుషోత్తంరెడ్డి, ఉపసర్పంచ్ చెరుకు నర్సింహ, ఆకటి వెంకన్న, గ్రామశాఖ అధ్యక్షులు గుండాల శ్రీను, రామచంద్రు, నాయకులు శ్రీరామోజు సత్యనారాయణచారి పాల్గొన్నారు.





# ఉపాధ్యాయులు నిత్య విద్యార్థులు

## నిరుపేద విద్యార్థులకు స్ఫూర్తిదాయకం

## డాక్టరేట్ పట్టా అందుకున్న వ్యాయామ ఉపాధ్యాయుడు

**నార్కట్‌పల్లి, నవంబర్ 1 ప్రభాతవార్త :** తాను షెడ్యూల్డ్ కులానికి చెందిన ఒక నిరుపేద కుటుంబం నుండి వచ్చి తన లక్ష్యసాధనకు, ఉపాధ్యాయవృత్తిపట్ల మక్కువతో , ఉన్నత విద్యను అబ్యసించి డాక్టరేట్ పట్టా పొందాలనే సంకల్పంతో సాగిన బానావత్ బాలు ఎన్నో వ్యయప్రయాసలకోర్చి తన లక్ష్యాన్ని సాధించారు. నల్లగొండ జిల్లా అనుముల మండలం నాయడుపాలెంకు చెందిన బానావత్ బాలుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం 83 వ స్నాతకోత్సవం సందర్భంగా హిస్టారికల్ పర్స్పెక్టివ్ డెవలప్‌మెంట్ ఆఫ్ ప్రో కబడ్డీ - ఏ స్టడీ అనే అంశం పై పిహెచ్‌డ పూర్తి చేసిన సందర్భంగా డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. మంగళవారం విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన అడోబ్ సిఈఓ శాంతన్ నారాయణ్, విసి అచార్య రవీందర్ యాదవ్ చేతుల మీదుగా పట్టాను అందుకున్నారు. విద్యాపరంగా సరైన వసతులు, ఎటువంటి అవగాహన లేనటువంటి గ్రామం నుండి తన ప్రస్థానం మొదటు పెట్టిన ఆయన అకుంఠిత దీక్షతో విద్యతోనే ఉన్నతమైన భవిష్యత్తు అని నమ్మి దానికై తపించి కృషి చేశారు. తన గురువుల ప్రోత్సాలంతో 2000 సంవత్సరంలో నాగార్జున కళాశాలలో ప్రవేశం పొంది కబడ్డీ ఆటపై పట్టు సాధించారు, వివిధ పోటీలలో కబడ్డీ జట్టుకు సారధ్యం వహించారు. 2007 లో ఆర్‌పిఎఫ్ కానిస్టేబుల్‌గా ఉద్యోగం సాధించారు. ఉపాధ్యాయ వృత్తిపై మక్కువతో బిపిఈడి ,ఎమ్‌ఏ పూర్తి చేసి 2008 డిఎస్సీలో వ్యాయామ ఉపాధ్యాయునిగా ఉద్యోగం సాధించారు. తాను అనుకున్న లక్ష్యాన్ని సాధించి డాక్టరేట్ పట్టా పొందిన డాక్టర్ బాలుకు సహ ఉపాధ్యాయులు, గ్రామస్థులు, కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.

# మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే చిరుమర్తి పరామర్శ

**కట్టంగూర్, నవంబర్ । ప్రభాతవార్త:** కట్టంగూరు గ్రామానికి చెందిన చిత్తలూరు వెంకన్న రోడ్డు ప్రమాదంలో మరణించడంతో విషయం తెలుసుకున్న నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మృతుడి కుటుంబసభ్యులను పరామర్శించి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించినారు. మృతుడి కుటుంబానికి రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేశారు.ఎమ్మెల్యే వెంట జడ్పీటిసి తరాల బలరామ్, మండలపార్టీ అధ్యక్షులు ఉట్కూరి ఏడుకొండలు, పార్టీ నాయకులు అంతటి శ్రీనివాస్,మేకల రమేష్. చిక్కుళ్ళ లింగస్వామి, గోగు బాలసైదులు, పోగుల అంజయ్య,పులిగిల్ల వెంకన్న, పల్స సందీప్, పొడిచేటి ఈశ్వర్, దేవేందర్ పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని మండలం అక్కలయి గూడం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు మాగి సైదులు మృతి చెందడంతో ఆయన భౌతిక కాయానికి పూలమాలవేసి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢసానుభూతి తెలియజేసి ఆర్థిక సహాయం అందజేశారు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య. నివాళులర్పించిన వారిలో జడ్పీటిసి తరాల బలరామ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, వైస్ ఎంపిపి గడుసు



కోటిరెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వడ్డె సైదిరెడ్డి, కట్టంగూర్‌టౌన్ బిఆర్ఎస్ ఇన్‌చార్జి పెద్ది బాలనర్సింహగౌడ్, మాజీ ఉపసర్పంచి అంతటి శ్రీను, అంతటి నగేష్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ప్రతిఒక్కరు ఖండించాలి

**చిట్యాల,నవంబర్ ౦౧, ప్రభాతవార్త:** ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యపై శాసన మండలి డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ప్రతి ఒక్కరూ ఖండించాలని మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. గతంలో బాధ్యత గల పదవిని అనుభవించిన వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం బాధాకరమని ఆయనపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళిత ఎమ్మెల్యేపై అసభ్య పదజాలంతో మాట్లాడిన నేతి విద్యాసాగర్‌ను దళిత జాతి క్షమించదని మున్సిపల్ వైస్ చైర్మన్ లింగస్వామి అన్నారు. ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారికి తగిన గుణపాఠం చెబుతామని పార్టీ పట్టణ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య గౌడ్ హెచ్చరించారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్, ఎస్టీ సెల్ అధ్యక్షులు కోనేటి కృష్ణ, బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి జిట్ట చంద్రకాంత్, సింగిల్ విండో వైస్ చైర్మన్ మెండే సైదులు, జమాండ్ల శ్రీనివాస్‌రెడ్డి, రుద్రవరం యాదయ్య, కోనేటి ఎల్లయ్య, కొల్లోజు శ్రీనివాస్, మోబిన్, పోలేపల్లి సత్యనారాయణ, నేలపట్ల సంతోష్, పాలభిక్షం, ఎలిమినేటి



రవీందర్‌రెడ్డి, పాల ఉషయ్య, ఆవుల ఆనంద్, కంభంపాటి నరసింహ, గండమల్ల శంకర్, జిట్ట శేఖర్, వల్లమల్ల యాదగిరి, చెరుకు బాలకృష్ణ, చిన్నపాక నాగరాజు, జోగు శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# నేతి విద్యాసాగర్‌పై చర్య తీసుకోవాలంటూ ఫిర్యాదు

**కట్టంగూర్, నవంబర్ । ప్రభాతవార్త:** కట్టంగూర్ మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ప్రచారానికి వచ్చినటువంటి శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్ ఒక దళిత బిఆర్ఎస్‌పార్టీ ప్రస్తుత ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్యపైన చేసిన అనుచిత వ్యాఖ్యాలపై ఆయన చర్యలు తీసుకోవాలని కోరుతూ బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో బుధవారం కట్టంగూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో భాస్కర్లబావిసర్పంచ్ చిన్నపాక పరశురాములు, బిఆర్ఎస్ నాయకులు మేకల రమేష్, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు ఊట్కూరు శంకర్, మునుగోటి ఉత్తరయ్య, పొన్నబోయిన శ్రీను, సూరారపు గణేష్,పులిగిల్ల వెంకన్న,గాదపాక కన్నయ్య, కత్తుల దేవేందర్, కత్తుల కిరణ్ తదితరులు ఉన్నారు.



# ప్రజలు ఆలోచించి ఓటు వేయండి

**- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య - మళ్ళీ బిఆర్ఎస్ దే విజయం**

**- ప్రజలందరూ వన్ సైడ్ డిసీషన్ తీసుకొని చిరుమర్తిని గెలిపించాలి**

**చిట్యాల రూరల్, నవంబర్ ౦౧,ప్రభాతవార్త:** రానున్న ఎన్నికల్లో ప్రజలు ప్రతిపక్షాల మాటలకు మోసపోకుండా ఆలోచించి ఓటు వేయాలని బిఆర్ఎస్ నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కోరారు. అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీఠ వేసిన బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గ్రామాల్లో అభివృద్ధి చేసిన తనను మరోసారి కారు గుర్తుపై ఓటే వేసి ఆశీర్వదించాలని కోరుతూ గురువారం చిట్యాల మండలంలోని ఏపూరు, గుండ్రాంపల్లి గ్రామాలలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఎన్నికల ఇంచార్జి డాక్టర్ చెరుకు సధాకర్ గౌడ్‌తో కలిసి గడప గడపకు వెళ్ళి బిఆర్ఎస్ మెనిఫెస్టోను అందించి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ ప్రతి ఇంటికి రూ. 5లక్షల భీమా ప్రతి కుటుంబానికి సన్న బియ్యం పంపిణీ, రైతుబంధు రూ. 16వేలకు పెంపు, ఆసరా ఫించన్లు పెంపు,రూ. 15లక్షలకు ఆరోగ్య శ్రీ భీమా పెంపు, రూ. 400 వంటగ్యాస్, సౌభాగ్య లక్ష్మి కింద అర్హులైన ప్రతి మహిళలకు నెలకు రూ. 3వేలు అందిస్తామన్నారు. పేదలకు ఇళ్ళ స్థలాలు వంటి హామీలను వివరించారు. రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. నాయకులు అందరూ కలిసికట్టుగా ఉండి బిఆర్ఎస్ గెలుపునకు పని చేయాలని సూచించారు. ప్రతి పక్ష నాయకుల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని తెలిపారు.రాష్ట్రంలో ముచ్చటగా మూడోసారి బిఆర్ఎస్‌ప్రభుత్వ ఏర్పాటు కావడం ఖాయమని తను ఎమ్మెల్యే కావడం ఖాయమన్నారు. అనంతరం చెరుకు సుధాకర్‌గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గంలోమాజీ సిఎల్పీ నేతి ముచ్చటనే అందరూ మరిచిపోయారు. ఇంట్లో ఉన్న ఆయననకు సిఎం కెసిఆర్ ఎమ్మెల్సీని చేసి శాసన మండలి డిప్యూటీ చైర్మన్ చేశారు. అట్లాంటిది ఆయన పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషి చేయకపోగా తీవ్ర పదజాలంతో చిరుమర్తిని ద్వేశించడం సిగ్గుచేటుఅని,నేతి బీరకాయలో నేతి లేదు...నేతి విద్యాసాగర్‌దగ్గరనీతి లేదు అని విమర్శించారు. మండలంలోని ఉద్యమకారులందరూ బిఆర్ఎస్‌తో కలిసి రావాలని సిఎం కెసిఆర్ ఉద్యమకారులకు న్యాయంచేస్తానని హామీ ఇస్తున్నట్లు చెప్పారు. అనంతరం గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన సాయి,వినయ్, నగేష్, సాయి ప్రకాశ్, రవీందర్,హేమలతల తోపాటు పలువురు యువకులు చిరుమర్తి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. వీరికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి కొలను సునీత వెంకటేష్‌గౌడ్, జెడ్పిటిసి సభ్యురాలు సుంకరి ధనమ్మ యాదగిరిగౌడ్, మార్కెట్ కమిటి చైర్మన్ జడల ఆదిమల్లయ్య యాదవ్, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డిచిన్నవెంకట్‌రెడ్డి, సర్పంచులు రత్నం పుష్పమ్మ నరసింహ, పాలెం మాధవి మల్లేష్ గౌడ్, కక్కిరేణి బొందయ్య, మడల కోఆప్షన్ సభ్యుడు షేక్ మోసిన్,ఆపార్టీ మండల అధ్యక్షులు ఆవుల అయిలయ్య, గ్రామశాఖ అధ్యక్షులు మారగోనిశివశంకర్‌గౌడ్, ఉప్పల సైదులు యాదవ్, దేవాలయ చైర్మన్ చెరుకు మధుసూదన్‌గౌడ్, సీనియర్ నాయకులు రాచకొండ కిష్టయ్య, కొయగూర నర్సింహ, తుమ్మల నాగరాజురెడ్డి, చెరుకుపల్లి శశిరేక మహేష్, బొడిగె బాలరాజు, వరలక్ష్మి, వెంకటేశ్, నర్సింహ్మా, మునుకుంట్ల శ్రీనివాస్, చెరుకుపల్లి సాయిలు, కుంభం భాషయ్య, ఐతగోని మల్లయ్య, మహమ్మద్ వాజీద్, బొడిగె సాయికుమార్, నమ్ముల అనిల్, బండ సురేష్, మన్నె శంకర్ యాదవ్, వలిగొండ శంకర్, పాలెం మహేష్, తాటి బాలకృష్ణ, దేవతల శివ, పాలెం లింగస్వామి, తర్ర శ్రీశైలం,నాగరాజు, ఆదే లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

# రోడ్డు ప్రమాదంలో డిసిఎం డ్రైవర్ మృతి



**కట్టంగూర్, నవంబర్ । ప్రభాతవార్త:** హైద్రాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై మండలంలోని అయిటిపాముల శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలకేంద్రానికి చెందిన డిసిఎం డ్రైవర్ మృతిచెందిన విషాద సంఘటన చోటు చేసుకుంది. ఈ ప్రమాదానికి సంబంధించి కట్టంగూర్ ఎస్ఐ బి.రాజు అందించిన వివరాల ప్రకారం మంగళవారం రాత్రి హైద్రాబాద్ నుంచి విజయవాడకు గోధుమపిండి లోడ్‌తో వెళ్తున్న డిసిఎం వాహనం కట్టంగూర్ మండలం అయిటిపాములకు వచ్చేసరికి మార్గమధ్యంలో ఐటిపాముల ఫ్లైఓవర్ బ్రిడ్జి మీదకి చేరుకునేసరికి డీసీఎంను ముందు వెళుతున్న మరో డీసీఎం కంటైనర్‌కు వెనుక నుండి ఢీకొట్టడంతో డిసిఎం డ్రైవర్ అయిన చిత్తలూరి వెంకన్న(57) కాళ్లకు మరియు లోపట బలమైనగాయములు తగలడంతో ఆయన్ను సమీప కామినేని ఆసుపత్రికి తీసుకువెళ్లగా చికిత్సపొందుతూ బుధవారం ఉదయం మృతిచెందినట్లు తెలిపారు. ఈమేరకు మృతుని భార్య చిత్తలూరి కళమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ రాజు తెలిపారు. మండలకేంద్రానికి చెందిన డ్రైవర్ చిత్తలూరి వెంకన్నగౌడ్ మృతితో కట్టంగూర్‌లో విషాదఛాయలు అలముకున్నాయి.

# వెంకన్న మృతికి మాజీ ఎమ్మెల్యే వీరేశం నివాళి



**కట్టంగూర్, నవంబర్ । ప్రభాతవార్త:** కట్టంగూరు గ్రామానికి చెందిన చిత్తలూరు వెంకన్న రోడ్డు ప్రమాదంలో మరణించడంతో విషయం తెలుసుకున్న నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం సందర్శించి మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈసందర్భంగా కుటుంబసభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి2 మాద యాదగిరి, పిసిసి డెలిగేట్, మాజీ జడ్పీటిసి సుంకరబోయిన నర్సింహ, మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు యాదగిరి, గద్దపాటి దానయ్య, రెడ్డిపల్లి వీరస్వామి, ముక్కాముల శేఖర్,చిత్తలూరి సత్తయ్య,మర్రి రాజు, చెరుకు సైదులు తదితరులు ఉన్నారు.

# సరిపెల్లి యాదగిరిని పరామర్శించిన వీరేశం

**కట్టంగూర్, నవంబర్ । ప్రభాతవార్త:** మండలకేంద్రంలోని శ్రీరాంనగర్‌కు చెందిన సరిపెల్లి యాదగిరి ఇటీవల అనారోగ్యానికి గురికావడంతో బుధవారం నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే,నకిరేకల్ కా ంగ్రెస్‌పార్టీ అభ్యర్థి వేముల వీరేశం పరామర్శించి యాదగిరి ఆరోగ్యపరిస్థితిని గురించి అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే వీరేశం వెంట ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి2 మాద యాదగిరి, మాజీ జడ్పీటిసి, పిసిసి డెలిగేట్, మాజీ జడ్పీటిసి సుంకరబోయిన నర్సింహ, మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు యాదగిరి,గద్దపాటి దానయ్య, రెడ్డిపల్లి వీరస్వామి, ముక్కాముల శేఖర్,మర్రి రాజు,చెరుకు సైదులు,ఐతగోని సైదులు తదితరులు ఉన్నారు.



# ఎన్నికలలో గెలుపు కోసం కార్యకర్తలందరూ కృషి చేయాలి

**–కోదాడ శాసనసభ్యుడు,బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్**

**మునగాల, ప్రభాతవార్త :**

మునగాల గ్రామానికి చెందిన చింతకాయల నాగరాజును కోదాడ శాసనసభ్యుడు బొల్లం మల్లయ్యయాదవ్ బుధవారం బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ .. పార్టీకి కష్టపడ్డ కార్యకర్తలను ఇక ముందు భవిష్యత్తులో పార్టీ మంచి అవకాశాలు కల్పిస్తుందని, అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కేసిఆర్ మూడవ సారి అధికారంలోకి రావడం కోసం బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలందరూ శక్తివంచన లేకుండా కష్టపడి ఎన్నికలలో గెలుపు



కోసం బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలందరూ శక్తివంచన లేకుండా కష్టపడి ఎన్నికలలో గెలుపు కోసం కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎన్నికల్లో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు పార్టీ కడుపులో పెట్టుకుని చూసుకుంటుందని భరోసా ఇచ్చారు. కోదాడ నియోజకవర్గంలో మునగాల మండలంలో అవకాశ వాద నాయకులకు చెంపపెట్టుగా కోదాడ నియోజకవర్గం తీర్పు ఉండాలని, కోదాడలో బీఆర్ఎస్ పార్టీ జెండా మళ్ళీ ఎగరటానికి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ మండలంలో అవకాశవాద నాయకులు పార్టీని వీడిన కార్యకర్తలు పార్టీకి అండగా ఉండి గెలుపుకు కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సుంకర అజయ్‌కుమార్, కందిబండ సత్యనారాయణ, తొగరు రమేష్, చింతకాయల ఉపేందర్, ఎల్.వెంకయ్య, తుపాకుల భాస్కర్, ఎల్పీ రామయ్య, బంగారు సత్యం, ఎల్‌పి నాగబాబు, గట్టు గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటాలు



**నడిగూడెం, నవంబర్ 1 ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన నడిగూడెంలో డివైఎఫ్ఐ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్ డివైఎఫ్ఐ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటాలు చేశామన్నారు. 1980లో ఏర్పడిన డివైఎఫ్ఐ యువత, ప్రజల సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేసిందన్నారు. ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యల పరిష్కారంలో విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు రాంబాబు, వేణు, దినేష్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం నిరసన ర్యాలీ



**నడిగూడెం, నవంబర్ 2 ప్రభాతవార్త:**

పాలసీనాపై ఇజ్రాయిల్ దాడిని ఖండిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో మండల కేంద్రమైన నడిగూడెంలో బుధవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. ఆపార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ సామ్రాజ్యవాదాన్ని ఖండించాలన్నారు. దాడులు జరిగుతుంటే పట్టించుకోక పోవడం విడ్డూరమని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆసంఘ నాయకులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, కొరట్ల శ్రీనివాస్, వీరాంజనేయులు, లతీఫ్‌బాబు, అంజి, శ్రీను, కృష్ణ, వీరయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత పశువైద్య శిభిరం

**నడిగూడెం, నవంబర్ 1 ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన నడిగూడెంలో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు బుధవారం ఉచిత పశువైద్య శిభిరం నిర్వహించారు. 331 గొర్రెలు, 61మేకలకు చీడపీడల వా ్యధి నివారణ టీకాలు వేసినట్లు పశువైద్యాధికారి బి.అఖిల తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సది ్వనియోగం చేసుకోవాలని కోరారు. అన్ని గ్రామాల్లో పశువైద్య శిభిరాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

## డాక్టరేట్ పురస్కారాన్ని స్వీకరించిన ఆధ్యాపకులు




**నడిగూడెం, నవంబర్ 3 ప్రభాతవార్త:**

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాజనీతిశాస్త్రం ఆధ్యాపకులుగా పనిచేస్తున్న కొల్లు శ్రీనివాస్ బుధవారం డాక్టరేట్ పురస్కారాన్ని స్వీకరించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం 83వ స్నాతకోత్సవంలో యునివర్సిటీ చాన్సలర్, రాష్ట్ర గౌవర్నర్ తమిళసై సౌందర్యరాజన్, ఆడోబ్ కమిటీ సిఈఓ శంతన్ నారాయణ చేతుల మీదుగా ప్రభుత్వ పాలన శాస్త్ర విభాగంలో డాక్టరేట్‌ను అందుకున్నారు. సూర్యాపేట, భువనగిరి మున్సిపాలిటీలలో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌పై పరిశోధన పూర్తి చేసి డాక్టరేట్‌ను స్వీకరించారు. సూర్యాపేట జిల్లా కాసారాబాదకు చెందిన కొల్లు శ్రీనివాస్ నడిగూడెం జూనియర్ కళాశాలలో ఆధ్యాపకులుగా పనిచేస్తున్నారు. తమ పరిశోధనకు సహకరించిన పర్యవేక్షకుడు ప్రొపేసర్ అమరేందర్‌రెడ్డి, స్నేహితులు, కుటుంబ సభ్యులు, ఆధ్యాపకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఈ నెల 8న ఎంజియు స్నాతకోత్సవం

**నార్కట్‌పల్లి, నవంబర్ 1 ప్రభాతవార్త**

గంపెడు ఆశలతో కొంగొత్త లోకాలను వెతుక్కుంటూ సత్యాన్వేశులై విశ్వవిద్యాయలంలో అడుగిడిన విద్యార్థులు, పుస్తకాలతో మస్తకాలను మదించి, రెండేళ్ళ అభ్యసనానంతరం ప్రతిభ పట్టాలనందుకొని రంగుల ప్రపంచంలోకి సీతాకోకచిలుకల్లా జ్ఞాన మకరందాన్ని వెదజల్లుతూ రివ్వున ఎగిరే మహోత్సవం ఉన్నత విద్యలో అత్యంత ఘనమైన మూడవ స్నాకోత్సవానికి మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం సిద్ధపడుతుంది.ఈ నెల 8న స్నాతకోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఎంజియు ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి తెలిపారు.వివిధ కోర్సుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు 40 బంగారు పతకాలను మరియు మోదటిసారిగా 17 డాక్టరేట్ పట్టాలను అందించనున్నారని, ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ విశ్వవిద్యాల ఛాన్సలర్ డా॥శ్రీమతి తమిళిసై సౌందర్యరాజన్, ఉస్మానియా మాజి ఉపకులపతి ఆచార్య ఎస్.రామచంద్రం ముఖ్యఅతిధులుగా హాజరుకానున్నారని,ంచి ఆహ్వాన పత్రం ధ్రువీకరణతో నిర్దేశిత సమయానికి పతకాలను అందుకునే వారు హాజరుకావాలని అధికారి డా॥మిర్యాల రమేశ్ తెలిపారు.

## ముఖ్యకార్యకర్తల సమావేశం

**నార్కట్‌పల్లి, నవంబర్ 1 ప్రభాతవార్త**

ఈ నెల 2న మండల కేంద్రంలో నిర్వహించనున్న నార్కట్‌పల్లి మండల ముఖ్యకార్ ్తల ఆత్మీయ సమావేశంలో భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,మాజి శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశంలు హాజరు కానున్న నేపథ్యంలో మండల కేద్రంలోని అమ్మనబోలు చౌరస్తానుండి శబరి గార్డెన్ వరకు బైక్ ర్యాలీలో పార్టీ సనియర్ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు ు వివిధ అనుబంధ శాఖల నాయకులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం ఒక ప్రకటనలో కోరారు.

## కోదాడ వార్త



## కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడి చేసిన దుర్మార్గులను శిక్షించాలని ఎమ్మార్వో కార్యాలయంలో వినతి



**అనంతగిరి, ప్రభాతవార్త :**

అనంతగిరి ఎమ్మార్వో ఆఫీసులో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో డిప్యూటీ తహశీల్దార్‌కు బుధవారం మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. అలాంటి దుర్మార్గపు చర్యలకు పాల్పడుతున్న కాంగ్రెస్ పార్టీ అవలంభిస్తున్న అరాచకపు అనైతిక విలువలకు పాల్పడి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిపై జరిగిన దాడిని ఖండిస్తూ అలాంటి వారు చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు దిగుతున్న కాంగ్రెస్ పార్టీ దుర్మార్గులను చట్టపరంగా చర్యలను తీసుకొని వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ బుధవారం డిప్యూటీ తహశిల్దార్‌కు మెమోరాండం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి సర్పంచ్ వేనేపల్లి వెంకటేశ్వరరావు, వెంక్రటామపురం మాజీ సర్పంచ్ ఐతనబోయిన వెంకటేశ్వర్లు, పి వీరయ్య, దొంగరి నాగేశ్వరరావు, స్థానిక గ్రామశాఖ అధ్యక్షులు మారేపల్లి చార్లెష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్ కుటుంబాలకు అండగా కుటుంబ భరోసా పథకం

**నార్కట్‌పల్లి, నవంబర్ 1 ప్రభాతవార్త**

ప్రతినిత్యం కాలంతో ప్రయాణిస్తూ కుటుంబాన్ని గడుపుతున్న ఫోటోగ్రాఫర్ అకస్మాత్తుగా ఏదైనా ప్రమాదంలో కానీ మరే ఇతర కారణం చేతగాని మతి చెందితే వారి కుటుంబానికి ఆర్థికంగా అండగా ఉండాలనే కుటుంబ భరోసా పథకం ఉన్నదని ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు హుస్సేన్ అన్నారు.మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో పట్టణ అసోసియేషన్ భవనంలోనిర్వహించిన ఫోటోగ్రఫి కుటుంబ భరోసా చెకు ్కల పంపిణీ కార్యక్రమానికి ఆయన రాష్ట్ర కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్, రాష్ట్ర గౌరవ సలహాదారు రామకృష్ణ, జిల్లా అధ్యక్షుడు శ్రీమన్నారయణలతో కలిసి ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు.ఇటీవలి మృతి చెందిన నార్కట్‌పల్లి పట్టణ కేంద్రానికి చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్ యాళ్ళ మల్లేషం, నల్లగొండకు చెందిన నూకల శంకర్ కుటుంబాలకు 1లక్ష 55 వేల రూపాయలు చొప్పున కుటుంబ భరోసా పథకం చెక్కులను అందజేశారు.దినదిన గండం ప్రవర్తమానంగా కుటుంబాలను నెట్టుకొస్తున్న ఫోటోగ్రాఫర్లు ఇటీవలి మారిన జీవనశైలి కారణంగా హార్ట్‌ఎటాక్, బ్రెయిన్ స్ట్రోక్, రోడ్డు ప్రమాదాలు వంటి వాటికి గురై ప్రాణాలు కోల్పోయి కుటుంబాలకు తరని శోకాన్ని ఆర్థిక పరంగా ఇబ్బందులను మిగులుస్తున్నారని , వారి కుటంఉబాలకు భరోసాగా ఉండాలనే లక్ష్యంతో గల 2 సంవత్సరాలుగా మనకోసం మనం అనే నినాదంతో ఈ పథకాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. అసోసియేషన్‌లో ఉన్న ప్రతీ ఒక్కరికీ వలైనంతగా సహాయపడాలనే ఉద్దేశ్యంతో కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు.కార్యక్రమానికి సహక =రిస్తున్న అందరు ఫోటోగ్రాఫర్లకు వారు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో జిల్లా ప్రధాన ప్రధాన కార్యదర్శిపసుపులేటి కృష్ణ, పట్టణ అధ్యక్షుడు పుట్ట మోహన్ రెడ్డి, కుటుంబ భరోసా జిల్లా ఇన్‌చార్జ్ సుమన్, మండల అధ్యక్షుడు కన్నెబోయిన నరసింహ, ప్రధాన కార్యదర్శి గౌరిదేవి నరసింహ, కోశాధికారి నీలం శివరాం, మహిళా నాయకులు పున్న విజయలక్ష్మి, గుమ్మడవెల్లి శ్రీదేవి, సోమ వెంకట్ రెడ్డి,వివిధ మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు,సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మసీ విభాగంలో డాక్టరేట్‌ను పొందిన వలకీర్తి నర్మద

చిట్యాల, నవంబర్ 1 ప్రభాతవార్త



చిట్యాల పట్టణానికి చెందిన వలకీర్తి రమేశ్ కూతురు నర్మద ఉస్మానియా యూనివర్సిటీ ద్వారా పార్మసీ విభాగంలో డాక్టరేట్ పట్టాను గవర్నర్ తమిళిసై,వీసీ ప్రొఫెసర్ రవీందర్,పద్మశ్రీ శంతన్ నారాయణ చేతులమీదుగా యూనివర్శిటి స్వాతకోత్స వంలో పొందినట్లు బుధవారం ఆమె తెలిపింది. ఆమె ఉస్మానియా యూనివర్సిటీలో ప్రొఫెసర్ రవీంద్రనాథ్ పర్యవేక్షణలో డాక్టర్ మురళీధర్‌రేడ్డి సహకారంతో 'మెథడ్ డెవలప్మెంట్ అండ్ వాలిడేషన్ ఆఫ్ రిసీడీయ్వూల్ సాల్వెంట్స్ ఇన్ వేరియస్ డ్రగ్స్ యూసింగ్ హెచ్‌ఎస్‌ఓసీ టెక్' అనే అంశంపై చేసిన పరిశోధన పత్రాలను యూనివర్సిటికి సమర్పించినందుకుగాను ఆమె డాక్టరేట్ను పొందింది. ఈ పరిశోధన ద్వారా డ్రగ్స్ మార్కెట్లో వినియోగంలోకి వచ్చే ముందు దానిలోని హానీకరమైన అంశంను తెలుసుకునేందుకుగా ఉపయోగపడుతుంది. ఆమె ఒకవైపు యూనివర్సిటీలో ఇన్ ఫార్మసీ విభాగంలో లెక్చరర్‌గా పనిచేస్తూనే ఈ పట్టాను సాధించింది.ఆమెకు ఇంటర్మీడియట్ చదివిన అనంతరం వివాహమైనప్పటికీ గృహిణిగా ఉంటూనే బీఫార్మసీ, ఎం ఫార్మసీ పూర్తి చేసింది అనంతరం ఆమె ఓవైపు లెక్చరర్‌గా పనిచేస్తూ పిహెచ్డిని చేసి పలువురు మహిళలకు ఆదర్శంగా ఆమె నిలిచింది. డాక్టరేట్ పొందిన నర్మదను కుటుంబసభ్యులతో పాటు పలువురు మిత్రులు ఆమెను అభినందించారు.

## ఓలంపియాడ్‌లో విద్యార్థుల ప్రతిభ

నకిరేకల్, నవంబర్ 1 ప్రభాతవార్త



ఇటీవల నిర్వహించిన శ్రీనివాస రామానుజ నేషనల్ లెవల్ ఒలంపియాడ్‌లో నకిరేకల్ పట్టణంలోని న్యూవిజన్ ఇంగ్లీష్ మీడియంనకు చెందిన మొత్తం 16మంది విద్యార్థులు సెకండ్ లెవల్‌కి ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.అశోక్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారిని పాఠశాల యాజమాన్యం, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందించారు.

## కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

చింతపల్లి ప్రభాతవార్త:



చింతపల్లి మండలంలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి వలసల పర్వం కొనసాగుతూనే ఉంది, మండలంలోని దేనియతాండ గ్రామ పంచాయతీ పరిధిలోని, దేనియాతండా, లక్ష్మణ్ నాయక్ తండా, గాశీరాం తండాల నుండి బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు రామవత్ బాసు నాయక్‌తో పాటు పలు తండాల నుండి 30 కుటుంబాలు మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం ఆధ్వర్యంలో దేవరకొండ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నేనవత్ బాలు నాయక్ సమక్షంలో పార్టీలో చేరారు. అనంతరం వారికి పార్టీ కండువాను కప్పి బాలు నాయక్ పార్టీలోకి ఆహ్వానించారు. తీదేడు సర్పంచ్ కాయితీ జితేందర్ రెడ్డి, రామవత్ బాసు నాయక్, రామవత్ బధ్య, రామవత్ రవి, రామవత్ బంగి, రామవత్ నరేష్, రామవత్ రాములు, బిచ్య, వదిత్య సేవన, వదిత్య రేఖ్య, బిచ్య, రామవత్ శ్రీను నాయక్, రామవత్ మొత్య, రామవత్ హనుమ నాయక్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు పున్న వెంకటేశ్వర్లు

దేవరకొండ ప్రభాతవార్త:

దేవరకొండ పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పున్న వెంకటేశ్వర్లు ఆ పార్టీని వీడి బుధవారం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలునాయక్ ఆధ్వర్యంలో మాజీ సీఎల్పి నాయకులు కుందూరు జానారెడ్డి సమక్షంలో కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పలువురు దేవరకొండ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఓయూ 83వ స్నాతకోత్సవంలో డాక్టరేట్ అందుకున్న రాత్లావత్ కృష్ణ

దేవరకొండ ప్రభాతవార్త:




ఉస్మానియా యూనివర్సిటీలో మంగళవారం జరిగిన 83వ స్నాతకోత్సవంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత అమెరికాలోని అడోబ్ సీఈఓ శంతను నారాయణ్, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.రవీందర్ చేతుల మీదుగా దేవరకొండకు చెందిన రాత్లావత్ కృష్ణ డాక్టరేట్ డిగ్రీ అందుకున్నట్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రొఫెసర్ ఏ.నకులా రెడ్డి పర్యవేక్షణలో రాష్ట్రంలో మహిళా పారిశ్రామిక వేత్తల సమ్మిళిత వృద్ధి, ఎంఎస్ఎంఈలో ఎంపిక, అంతర్ జిల్లాల విశ్లేషన్ అన్న అంశంపై పరిశోధన పూర్తి చేసి సమర్పించినందుకకు డాక్టరేట్ డిగ్రీ అందుకున్నట్లు కృస్న తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ.. గౌరవ డాక్టరేట్‌ను ప్రధానం చేయడం తనకు దక్కిన అదృష్టంగా భావిస్తున్నానని, చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ పరిశోధనలో తన కృషి, ప్రయత్నాలను గుర్తించి తనకు ఈ గౌరవానికి ఎంపిక చేసి, సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. డాక్టరేట్ డిగ్రీ పొందిన కృష్ణను తల్లిదండ్రులతో పాటు ఎల్ఐసీ అభివృద్ధి అధికారి వి.లిమ్యా నాయక్ కమల, పలువురు విద్యావేత్తలు, పరిశోధకులు, బంధుమిత్రులు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసి హర్షం వ్యక్తం చేశారు.

## దళితజాతికి తక్షణమే విద్యాసాగర్ క్షమాపణ చెప్పాలి

కట్టంగూర్, నవంబర్ 1 ప్రభాతవార్త

దళిత ఎమ్మెల్యే అయిన చిరుమర్తి లింగయ్యను దుర్భాషలాడిన శాసనమండలి డిప్యూటీ మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్‌పై చర్యలు తీసుకోవాలని, ఆయన తక్షణమే ఎమ్మెల్యే చిరుమర్తికి క్షమాపణ చెప్పాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం ఆయన కట్టంగూర్‌లో విలేకరులతో మాట్లాడుతూ మంగళవారం కట్టంగూర్ మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారానికి వచ్చినటువంటి నేతి విద్యాసాగర్ ఒక దళిత బిఆర్ఎస్ పార్టీ ప్రస్తుత ఎమ్మెల్యే మరియు ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య పైన చేసిన పరుష పదజాలంతో మాట్లాడిన మాటలు ఏవైతే ఉన్నాయో అందుకుగాను ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకి,యావత్ దళిత జాతికి క్షమాపణ చెప్పాలని డిమాండ్‌చేశారు.రాజ్యాంగ బద్ధమైన పెద్దలసభకు డిప్యూటీచైర్మన్‌గా వ్యవహరించినటువంటి వ్యక్తి ఇలాంటి దిగజారుడు మాటలు మాట్లాడటం సిగ్గుచేటని, దీనిపైన తక్షణమే ఎన్నికల కమిషన్ స్పందించి ఇకపై ఈ వ్యక్తి ఎలాంటి చట్ట సభలో పదవులు అనుభవించకుండా నిషేదించాలన్నారు.అదేవిధంగా ఇలాంటి వ్యక్తిని ఎలక్షన్స్ ప్రచారంలో పాల్గొనకుండా చేస్తూ ఇతని పైన కూడా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీకి విజ్ఞప్తి చేయనున్నట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో భాస్కర్లబావి సర్పంచ్ చిన్నపాక పరశురాములు, మేకల రమేష్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఊట్కూరు శంకం, మునుగోటి ఉత్తరయ్య, పొన్నబోయిన శ్రీను,సూరారపు గణేష్,పులిగిల్ల వెంకన్న. గాదపాక కన్నయ్య,కత్తుల దేవేందర్, కత్తుల కిరణ్ పాల్గొన్నారు.

## వడ్త్యా రమేష్‌ను బిఆర్ఎస్‌లోకి ఆహ్వానించిన బిల్యా నాయక్

దేవరకొండ ప్రభాతవార్త:

దేవరకొండ నియోజకవర్గంఒల మంచి పట్టున్న నేతగా నియోజకవర్గం నుంచి టికెట్ ఆశించిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, వడ్త్యా రమేష్‌ను కాంగ్రెస్ పార్టీ పక్కన పెట్టడంతో ఆయన సేవల్ని బీఆర్ఎస్ పార్టీ ఉపయోగించుకోవాలని భావించింది. అందులో భాగంగానే వడ్త్యా రమేష్‌ను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్ బుధవారం స్వయంగా ఆయన ఇంటికి వెళ్లి కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా బిల్యా నాయక్ మాట్లాడుతూ.. వడ్త్యా రమేష్ నాయక్ దేవరకొండ నియోజకవర్గంలో ప్రభావం చూపగల నేత అని చెప్పారు. కాంగ్రెస్‌ను ఓడించి రమావత్ రవీంద్ర కుమార్‌ను గెలిపించడానికి అందరం ఏకమవుతామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీని వీడి గులాబీ కండువా కప్పుకుంటారా అనే విషయం తెలియాల్సి ఉంది.



## సంక్షేమానికి మారు పేరు కాంగ్రెస్ పార్టీ

### -ముచ్చర్ల యాదగిరి

చింతపల్లి ప్రభాతవార్త:



ప్రజల సంక్షేమానికి మారుపేరు ఉంటే అది కాంగ్రెస్ పార్టీనేనని కాంగ్రెస్ పార్టీ నల్గొండ జిల్లా అధికార ప్రతినిధి, చింతపల్లి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి అన్నారు. చింతపల్లి మండలంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చింతపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలు నాయక్ హాజరువుతున్నట్లు తెలిపారు. చింతపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొని సభను విజయవంతం చేయాలన్నారు. అదేవిధంగా గ్రామంలోని యువకులు భారీ సంఖ్యలో పార్టీ చేరుతున్నట్టు తెలిపారు. ప్రజలు బీఆర్ఎస్ పార్టీ పదిసంవత్సరాల పాలనకు అంతం చేసేందుకు అన్ని విధాల సిద్ధమయ్యారని, ఇక బీఆర్ఎస్ నాయకులు ఎన్ని పాచికలు వేసిన ఫలితం శూన్యమేనన్నారు. అభివృద్ధి అంటే కాంగ్రెస్, కాంగ్రెస్ అంటే అభివృద్ధి అని ప్రజలకు తెలుసన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలతో కాంగ్రెస్ గెలుపు తథ్యం అన్నారు.

## మడమడక గ్రామం నుండి 30 మంది బీజేపీలో చేరిక

దేవరకొండ ప్రభాతవార్త:



మండలంలోని మడమడక గ్రామం నుండి 30 మంది యువకులు బుధవారం బీజేపీ మండల అధ్యక్షుడు పబ్బు సైదులు గౌడ్ ఆధ్వర్యంలో ఏపీ సంఘటన మంత్రి మధుకర్ జి. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతావత్ బాలు నాయక్, కర్నాటి సురేష్ సమక్షంలో పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు ఖాయమన్నారు. ప్రతి కార్యకర్తకు పార్టీ తరపున గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు, అసెంబ్లీ కన్వీనర్ ఏటి కృష్ణ, పారల్మఎంటు ఫుల్ టైమర్ స్వామి కుమార్, గిరిజన మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు రాము, దేవరకొండ మండల ఉపాధ్యక్షుడు ఎర్ర బిక్షపతి, మండల యువ మోర్చా అధ్యక్షుడు బొడ్డుపల్లి అంజి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమం కోసం పనిచేసే నాయకత్వానికి మద్దతు ఇవ్వాలి



**నల్లగొండ అర్బన్, ప్రభాతవార్త:**
ప్రజల సంక్షేమం కోసం పనిచేసే నాయకత్వానికి ప్రజలు మద్దతు ఇవ్వాలని మౌలిక వసతులు దూరం చేసింది కాంగ్రెస్ పార్టీ అని నల్లగొండ జిల్లా ఎన్నికల ఇంచార్జి ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీంద్రరావు అన్నారు. బుధవారం పట్టణంలోని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎన్నికల ఇంచార్జి, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి అన్ని అవాస్తవాలు మాట్లాడుతున్నారని విజన్ లేని పారఊ్ట కాంగ్రెస్ పార్టీ అని మండిపడ్డారు. ఫ్లోరైడ్ భూతాన్ని తరిమికొట్టిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని స్పష్టం చేశారు. తెలంగాణ పంట ఎండిపోయింది అనే ఫిర్యాదు లేదని, సిఎం కెసిఆర్ పాలనలో రాష్ట్రం సస్యశ్యామలంగా మారిందన్నారు. కాంగ్రెస్ నాయకులు ఇరవై ఏళ్ల నల్లగొండలో అధికారంలో ఉండి ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. నల్లగొండ అభివృద్ధి కోసం కాలుకు బలపం కట్టుకుని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పనిచేశారని తెలిపారు. భూపాల్ రెడ్డి గెలుపు నల్లగొండలో ఎప్పుడో ఖాయమైందన్నారు. ఎన్నికల టూరిస్టులను తరిమి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, జెడ్పిటిసి బండ నరేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడా కిషన్‌రెడ్డి, చెరుకు సుధాకర్, కటికం సత్తయ్యగౌడ్, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, ఇతరపార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే చిరుమర్తి పరామర్శ



**చిట్యాల,నవంబర్ 01, ప్రభాతవార్త:**
మున్సిపాలిటీ నుండి తొమ్మిదవ వార్డుకు చెందిన గండూరి లలిత అనారోగ్యంతో మృతి చెందారు. మృతదేహంపై నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. కౌన్సిలర్ బెల్లి సత్తయ్య, బిఆర్ఎస్ యువజన విభాగం పట్టణ అధ్యక్షులు చిత్రగంటి ప్రవీణ్, ఇతర నాయకులు ఉన్నారు.

## సాగర్ సందర్శించిన 12దేశాల బుద్దిస్ట్ స్కాలర్స్

**నాగార్జునసాగర్, నవంబర్ 01, ప్రభాతవార్త:**
అంతర్జాతీయ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్‌ను బుధవారం 12 దేశాలకు చెందిన బుద్దిష్ట్ స్కాలర్స్ సందర్శించారు. ఈ సందర్భంగా ఇండియన్ కౌన్సిల్ ఫర్ కల్చరల్ రిలేషన్స్ సీనియర్ ప్రోగ్రాం డైరక్టర్ సునీల్ కుమార్ సింగ్ మాట్లాడుతూ భారతీయ మినిస్ట్రీఫర్ ఎక్స్‌టర్నల్ అఫైర్స్ ఆధ్వర్యంలో అక్టోబర్ 25నుండి నవంబర్ 3 తేది వరకు భారతదేశంతో పాటు కలుపుకొని 12 దేశాలకు సంబంధించిన బుద్దిష్ట్ స్కాలర్స్ బుద్ధభూమి వందన యాత్ర పేరుతో సెమినార్స్ నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా భారతదేశంతో పాటు థాయిలాండ్, తైవాన్, కంబోడియా, శ్రీలంక, మలేషియా, భూటాన్, జపాన్, లాస్, వియత్నాం, సౌత్‌కొరియా, నేపాల్ దేశాలకు సంబంధించిన బుద్దిష్ట్ స్కాలర్స్ ఈ సెమినార్‌లో పాల్గొంటారని తెలిపారు. దీనిలో భాగంగా 33 మంది బృందం నాగార్జున కొండని సందర్శించారు. అనంతరం పునర్ నిర్మిత కట్టడాలైన సింహాల విహారం, మహాస్థూపాన్ని సందర్శించారు. అనంతరం బుద్ధవనం చేరుకొని బుద్ధచరితవనంలోని బుద్ధ పాదాలకు పుష్పాంజలి ఘటించారు. ఆపైన మహాస్థూపాన్ని, చేరుకొని ధ్యాన మందిరంలో ఇటీవల ప్రతిష్టించిన గౌతమ బుద్దుని అతని అనుచరులపై 8 మంది శిష్యుల దాతువులను భద్రపరిచిన పగోడాను వీక్షించి ఎంతో ఆనందం తన్మయత్యానికి లోనయ్యారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ నాగార్జునకొండ చారిత్రక వివరాలను, బుద్ధవనం విశేషాలను వివరించారు. వీరితో పాటు ఎస్సై సంపత్‌గౌడ్, ప్రోటోకాల్ డిప్యూటీ తహశీల్దార్ శరత్ చంద్ర ఉన్నారు.





## బహిరంగ క్షమాపణ చెప్పాలి



**చిట్యాల,నవంబర్ 01, ప్రభాతవార్త:**
తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్ నకిరేకల్ పట్టణములో ఎన్నికల ప్రచార సభలో నకిరేకల్ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చిరుమర్తి లింగయ్యపై అసభ్య పదజాలంతో బూతులు తిడుతూ మాట్లాడడం సిగ్గుచేటని బిఆర్ఎస్ యువజన విభాగం చిట్యాల పట్టణ అధ్యక్షులు చిత్రగంటి ప్రవీణ్ అన్నారు. బుధవారం చిట్యాల పట్టణంలో ఏర్పాటు చేసిన యువజన విభాగం సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిరుమర్తి లింగయ్యకు ప్రజలలో పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక యావత్తు దళిత జాతిని కించపరిచే విధంగా మాట్లాడిన నేతి విద్యాసాగర్‌పై పోలీసు కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏర్పుల నరేష్, చెరుకు బాలకృష్ణ, జోగు శ్రీకాంత్, మనెనవం దిలీప్, మేడి నర్సింహ్మా, చిర్రబోయిన పులిందర్, చిర్రబోయిన మహేష్, జిట్ట శ్రీధర్, చేగురి సైదులు, చిత్రగంటి భరత్, బాకీ నరేష్, గణేష్, చరణ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## గుర్రంపోడ్ మండలంలో కాంగ్రెస్‌కి పోటీ లేదు



**గుర్రంపోడ్, నవంబర్ 01, ప్రభాతవార్త:**
గుర్రంపోడ్ మండలంలో కాంగ్రెస్ పార్టీకి పోటీ లేదని జైవీర్‌రెడ్డి భారీ మెజార్టీ ఖాయమని కాంగ్రెస్‌పార్టీ ఓబిసి మండల అధ్యక్షులు కొతనత నాగరాజు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో ఉన్న నాయకులంతా ఎమ్మెల్యే భగత్ తీరుతో విసుగు చెంది కాంగ్రెస్ పార్టీలో చేరారని, నాగార్జునసాగర్ సమస్యలపై కానీ, అభివృద్ధిపై కానీ ఎమ్మెల్యే భగత్‌కి అవగాహన లేదని సొంత పార్టీ నేతలే విమర్శిస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. గుర్రంపోడ్ మండలంలో ఎమ్మెల్యే భగత్ ఒక్క డబుల్‌బెడ్ రూమ్ ఇల్లు కానీ, దళితులకు మూడెకరాలు, కనీసం ఒక్కరికి కొత్తగా రేషన్‌కార్డు ఇప్పించలేకపోయారని ఏం చూసి మండల ప్రజలు భగత్‌కి ఓటు వేయాలని ఆయన అన్నారు. ఆ బందు ఈ బందు ఇస్తామని క్యాంపు కార్యాలయానికి తీసుకెళ్ళిపార్టీ కండువాలు కప్పినంత మాత్రాన ప్రజలు ఓటు వేయరని, వారికి కావలసిన కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో భగత్ విఫలమయ్యారని ఆయన విమర్శించారు. గుర్రంపోడ్ మండలంలో జరిగిన పంట నష్టం విషయంలో గాని, వడగండ్ల వాన ఇండ్లు కూలిన సందర్భంలోగాని, ధాన్యం కొనుగోలు జరిగిన అవకతవకల విషయంలో ఎమ్మెల్యే భగత్ ప్రజల్ని అసలు పట్టించుకోలేదని తీరా ఎన్నికల సమయంలో గుర్రంపోడ్ ప్రజలు గుర్తొచ్చారా అని ఆయన ప్రశ్నించారు. ఏదేమైనా భగత్ ఎమ్మెల్యేగా ఓడిపోతున్నాడని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలవబోతున్నారని ఆయన జోస్యం చెప్పారు.

## నాణ్యమైన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి



**చిట్యాల,నవంబర్ 01, ప్రభాతవార్త:**
ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా జరగడం కోసం రైతులు నాణ్యమైన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్ సూచించారు. బుధవారం చిట్యాల సింగిల్ విండో కేంద్రం ఆధ్వర్యంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. సెంటర్ ఇన్చార్జిల వద్ద ఉన్నటువంటి రికార్డులను, తేమశాతాన్ని పరీక్షించే యంత్రాన్ని పని తీరును పరిశీలించారు. మండల వ్యవసాయ విస్తరణ అధికారి ధాన్యం కొనుగోలు సెంటర్‌లో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఆయన వెంట విఈఓలు వీణకుమారి, మనీషా, రాజమల్లయ్య, నాగరాజు సిబ్బంది తదితరులున్నారు.

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**చిట్యాల,నవంబర్ 01, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్ ఎన్నికల ప్రచార సభలో నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్యను అసభ్య పదజాలంతో బూతులు తిడుతూ, అవమానకరంగా అవహేళనగా మాట్లాడడాన్ని కెవిపిఎస్ జిల్లా కమిటి సభ్యులు ఈసం రాజు, బొడ్డు బాబురావులు తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో ఉన్నత పదవిని అనుభవించి రాజ్యాంగ విరుద్ధంగా దళిత అభ్యర్థిని అసభ్యంగా బూతులు తిట్టిన నేతి విద్యాసాగర్‌పై ఎస్సీ,ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇలాంటి చర్యలను రాజకీయాలకతీతంగా అన్ని ప్రజా సంఘాల ప్రతినిధులు ఖండించాలని కోరారు.

## నీటి సరఫరాలో నిర్లక్ష్యం వీడాలి

### మున్సిపల్ కమీషనర్ డాక్టర్ కెవి రమణాచారి

**నల్లగొండ అర్బన్, నవంబర్ 01, ప్రభాతవార్త:**
నీటి సరఫరాలో నిర్లక్ష్యం వీడాలని మున్సిపల్ కమీషనర్ డాక్టర్ కెవి రమణాచారి సంబంధిత సిబ్బందికి సూచించారు. బుధవారం పానగల్ రోడ్‌లో ఉన్న ఫిల్టర్ బెడ్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు అవసరానికి మించి నీటిని సరఫరా చేస్తున్నామని తెలిపారు. రూరల్‌కు సంబంధించి 16ఎంఎల్‌డి, నల్లగొండ మున్సిపాలిటీకి సంబంధించి 16 ఎంఎల్‌డి నీటిని సప్లై చేస్తున్నట్లు పేర్కొన్నారు. మోటార్లు నిరంతరం నడుస్తున్నాయని కావలసిన జనరేటర్‌ను అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. టర్బీ టెస్ట్, రెసిడ్యూల్ క్లోరిన్ టెస్టుల శాతాన్ని పెంచాలని ఓవర్ హెడ్ ట్యాంకుల వద్ద టెస్టులను చేయాలని సూచించారు. నీటిసరఫరాలో ఎలాంటి అంతరాయం రాకుండా నీటిని సరఫరా చేయాలని సూచించారు. మోటార్లను బిగించవద్దని నల్లాలను కట్టివేయాలని సకాలంలో నీటి బిల్లులను చెల్లించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ దిలీప్, డిఈ వెంకన్న, ఫిట్టర్ శ్రీను, సిబ్బంది పాల్గొన్నారు.



# ఎన్నికల నిర్వహణలో పోలింగ్ అధికారుల పాత్ర కీలకం





- కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ ప్రభాతవార్త: ఎన్నికల నిర్వహణలో పోలింగ్ అధికారుల పాత్ర కీలకమని, పోలింగ్ అధికారులు ఎన్నికలకు సంబంధించిన అన్ని విషయాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల కొరకు జిల్లాలో చేపడుతున్న ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి బుధవారం పరిశీలించారు. తిమ్మాపూర్ మండల కేంద్రంలోని జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాలలో మానకొండూర్ నియోజకవర్గంలోని మానకొండూర్, తిమ్మాపూర్, శంకరపట్నం, గన్నేరువరం, చిగురుమామిడి మండలాలకు చెందిన పీఓ, ఏపీఓలకు ఇస్తున్న శిక్షణ కార్యక్రమంలో పాల్గొని పరిశీలించారు. అనంతరం ఉజ్వల పార్క్ వద్ద గల పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన మానకొండూర్ నియోజకవర్గం స్ట్రాంగ్ రూం, డిస్ట్రీ బ్యూషన్ కేంద్రం, పార్కింగ్‌లను పరిశీలించారు. పోలింగ్ రోజు ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ముందస్తుగా అన్ని ఏర్పాట్లను సమీక్షించుకోవాలని, ఎన్నికలు ముగిసే వరకు జిల్లా నుండి పంపించే ప్రతి నివేదికను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని తెలిపారు. మానకొండూర్ నియోజకవర్గ స్ట్రాంగ్ రూం వద్ద విధులు నిర్వహిస్తున్న బిఎస్ఎఫ్ సిబ్బందికి కల్పిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ రిటర్నింగ్ అధికారి, జేసీ లక్ష్మీ కిరణ్, తహసిల్దార్ కనకయ్యలు, అనుపమ రావు, ఎంపీడీఓ రవీందర్ రెడ్డి, ఇతర ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

# బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ ప్రచారం ప్రారంభం



కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త: కరీంనగర్ అసెంబ్లీ బీజేపీ అభ్యర్థిగా బరిలో నిలిచిన ఎంపీ, బీజేపీ జాతీయ కార్యదర్శి బండి సంజయ్‌కుమార్ తరపున బీజేపీ శ్రేణులు, ఆయన కుటుంబ సభ్యులు బుధవారం ప్రచారాన్ని ప్రారంభించారు. ఎన్నికల కోసం సిద్ధం చేసిన ప్రచార రథాలకు శ్రీ మహాశక్తి ఆలయం వెలుపల ప్రాంతంలో బండి సంజయ్ కుమార్ కుటుంబ సభ్యులు, పార్టీ శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రచార రథాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా బీజేపీ శ్రేణులు, బండి సంజయ్ కుమార్ కుటుంబ సభ్యులు, ఇంటింటి ప్రచారాన్ని 57వ డివిజన్‌లో చేపట్టారు. ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న నేతలు, కుటుంబ సభ్యులు పార్లమెంట్ సభ్యునిగా బండి సంజయ్ కుమార్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతి ఇంటికి వివరిస్తూ బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు ప్రతి ఇంటికి వెళ్లి ఆదపడుచులకు బొట్టు పెట్టి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్పొరేటర్‌గా, పార్లమెంట్ సభ్యునిగా బండి సంజయ్‌కుమార్‌ని గెలిపించుకున్నామని, ప్రస్తుతం జరగబోయే ఎన్నికల్లో కరీంనగర్ అసెంబ్లీ శాసనసభ్యునిగా ఆయననే గెలిపించుకుంటామని స్థానిక ప్రజలు మహిళలు హామీ ఇచ్చారు. ప్రచార కార్యక్రమానికి బీజేపీ జిల్లా ముఖ్య నేతలు, కరీంనగర్ అసెంబ్లీ పరిధిలోని బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు.

## ఆర్ఓ కార్యాలయంలో నామినేషన్ స్వీకరణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్ ప్రభాతవార్త: నవంబర్ 3వ తేదీ నుండి అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ప్రారంభం కానున్న దృశ్యా ఆర్ఓ కార్యాలయంలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బుధవారం చొప్పదండి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కార్యాలయం, అర్నకొండ వద్ద ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్‌లను ఆర్ఓ(ఎసిఎల్బి)తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నవంబర్ 3 నుండి అసెంబ్లీ ఎన్నికల కొరకు నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైన నాటి నుండి ముగిసే వరకు ఆర్ఓ కార్యాలయం వద్ద 100 మీటర్ల వరకు మార్కింగ్ చేయాలని, నామినేషన్ వేయడానికి ఆర్ఓ కార్యాలయంలోనికి అభ్యర్థితో కలిపి 5 గురిని మాత్రమే లోనికి అనుమతించాలని తెలిపారు. కార్యాలయంలో నామినేషన్ పేపర్ అందించడానికి, ఓటు వివరాలను గూర్చి తెలుసుకోవడానికి ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, అభ్యర్థులు సమర్పించిన నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా ముందే పరిశీలించుకోవాలని అన్నారు. నామినేషన్ ప్రక్రియ మొత్తం రికార్డ్ చేయాలని తెలిపారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం ద్వారా జరిగే ధరణి రిజిస్ట్రేషన్ గురించి అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు నియోజకవర్గంలోని అర్నకొండ శివారులో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టును పరిశీలించారు.





# కరీంనగర్ కలెక్టర్ క్యాంప్ నివాసంలో చోరీ

కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త: ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తున్న గోపి బదిలీ అయిన విషయం విధితమే. ఈ క్రమంలో తెల్లవారితే హైదరాబాద్‌లో రిపోర్ట్ చేయాల్సి ఉండగా, కలెక్టర్ పడుకున్న సమయంలో అక్టోబర్ 29 అర్ధరాత్రి చోరీ జరిగినట్లు కలెక్టర్ ఉదయం గుర్తించినట్లు సమాచారం. కలెక్టర్ క్యాంప్ కార్యాలయ సూపరింటెంట్ అక్టోబర్ 31న సాయంత్రం కరీంనగర్ వన్ టౌన్‌లో ఫిర్యాదు చేశారు. బ్రౌన్ కలర్ బ్యాగ్, ల్యాప్ ట్యాప్, డిజిటల్‌కి, పెన్ డ్రైవ్, ఫోటోలు చోరీ చేయబడినట్లు ఆ కప్లైంట్‌లో వివరించారు. ఇరవై నాలుగు గంటల పోలీసు పహారా ఉండే క్యాంపు కార్యాలయం చోరీ జరగడం చర్చనీయాంశం అయింది. పోలీసులు సీసీ ఫుటేజీని పరిశీలించి, దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.




## ఎస్‌పిఎఫ్ డిప్యూటీ కమాండెంట్ బ్రహ్మచారి బదిలీ



నాగార్జునసాగర్, నవంబర్ 01, ప్రభాతవార్త: నాగార్జునసాగర్ ఎస్‌పిఎఫ్ డిప్యూటీ కమాండెంట్ బ్రహ్మచారి దామరచర్లకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో శామ్యూల్ జాన్ పదవి బాధ్యతలు చేపట్టారు. బుధవారం ఎస్‌పిఎఫ్‌కార్యాలయం వద్ద డిప్యూటీ కమాండెంట్ బ్రహ్మచారికి సన్మాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఎస్ జెన్‌కో ఎస్.ఈ రఘురాం, డ్యాం ఆర్ఐ భాస్కర్,జెన్‌కో ఇన్‌స్పెక్టర్ ఈశ్వరరావు, ఎస్ఐ విజయ్‌కుమార్, ఏఎస్ఐలు మట్టయ్య, పుల్లయ్య, వెంకటేశ్వర్‌రెడ్డి, నరసింహులు, ఎస్‌పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## మన ఓటు హక్కు సద్వినియోగం చేసుకుందాం

నాగార్జునసాగర్, నవంబర్ 01, ప్రభాతవార్త: డాక్టర్ బిఆర్ అంబేద్కర్ త్యాగ ఫలితమే మనకు ఓటు హక్కు లభించింది. ఈ హక్కును సద్వినియోగం చేసుకుందామని దుర్వినియోగం చేయకండి అని నాగార్జునసాగర్‌కు చెందిన పూలే అంబేద్కర్ సేవాసమితి అధ్యక్షులు గోరంట్ల శివరామ్ ప్రసాద్ అన్నారు.మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ఓటు హక్కు అనేది దేశ ప్రజలందరికి ఒక వజ్రాయుధం, బీర్, బిర్యానిలకు డబ్బులకు మోసపోతే మన భవిష్యత్తే కాకుండా బావితరాల పిల్లల యొక్క భవిష్యత్తు కూడా అంధకారంలోకి నెట్టిన వాళ్ళం అవుతాం, అంతే కాకుండా మనం ప్రశ్నించే హక్కును కోల్పోవటం జరుగుతుంది అందరికి ప్రశ్నించే హక్కు కావాలంటే ప్రతి ఒక్కరు నీతిగా, నిజాయితీ ఉంటు డబ్బులను ఆశపడకుండా సమాజానికి మేలు చేసే వారికి ఓటు వేయాలన్నారు.

## ఐకెపి సెంటర్‌ని ఏర్పాటు చేయాలి



కేతేపల్లి, నవంబర్ 01, ప్రభాతవార్త: కేతేపల్లి మండలంలోని చెరుకుపల్లి గ్రామంలో ఐకెపి సెంటర్ (వడ్లు కొనుగోలు కేంద్రం) ఏర్పాటు చేయాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. ఐకెపి సెంటర్ లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పక్కగ్రామాలలో రైతులు తమ వడ్లను అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. అలాగే ఐకెపి లేకపోవడం వల్ల ప్రైవేట్ మిల్లులలో రూ.1700, రూ. 1800కె తమ ధాన్యాన్ని అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని దానివల్ల రైతుకి క్వింటాకు సుమారు రూ. 500 నష్టం జరుగుతుందని బిజెపి నాయకులకు తెలియజేశారు. ఇప్పటికైనా చెరుకుపల్లి గ్రామపంచాయతీ బోర్డు స్పందించి ఐకెపి సెంటర్‌ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ప్రధాన కార్యదర్శి పిట్టల వెంకట్, బిజెవైఎం మండల అధ్యక్షులు జటంగి సైదులు, బిజెవైఎం వైస్ ప్రెసిడెంట్ లింగాల రమేష్,బూత్ నాయకులు డి. యల్లయ్య, లింగాల నాగేందర్,సత్తయ్య, ఎల్. సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## గోరిబీ మృతదేహానికి కాంగ్రెస్ నాయకుల నివాళి

చిట్యాల రూరల్, నవంబర్ 01,ప్రభాతవార్త: చిట్యాల మండల గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన వృద్ధురాలు మహ్మద్ గోరిబీ అనారోగ్యంతో మృతి చెందింది. బుధవారం విషయం తెలుసుకున్న నకిరేకల్ మాజీ ఎమ్మెల్య ఉద్దీపన్ ఛైర్మన్ వేముల వీరేశం అభిమానులు,నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు నమ్ముల విజయ్ కుమార్ గౌడ్ ఆగ్రామంలోని మృతురాలి నివాసానికి వెళ్ళి ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి నగదును ఆర్థికసాయంగా అందజేశారు. ఆయన వెంట పార్టీ నాయకులు దుబ్బ కుమారస్వామి, మహ్మద్ జబ్బార్, నమ్ముల కిరణ్, బొడిగె రామకృష్ణ, మిద్దెల మధు, షేక్ అసద్ అలీ, చెరుకు వెంకటేష్, బడే రవి, మహ్మద్ గాలిబ్, అఖిల్, తదితరులు ఉన్నారు.

# అన్నాచెల్లెలకు ఉస్మానీయ యూనివర్సిటీ నుంచి డాక్టరెట్ ప్రధానం





హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 1: అనుముల మండలం నాయుడుపాలెం గ్రామానికి చెందిన అన్నాచెల్లెలు బాణావత్ బాలు, శారదలు ఒకేసారి ఉస్మానియ యూనివర్సిటీ నుంచి పీహెచ్‌డీ పూర్తి చేయడంతో వారికి మంగలవారం నిర్వహించిన కార్యక్రమంలో ఇద్దరికి ఒకేసారి డాక్టరేట్ ప్రధానం చేశారు. బాణావత్ బాలు వ్యాయామ విద్యలో డాక్టరేట్ అందుకోగా వారి చెల్లెలు శారద చరిత్ర విభాగంలో డాక్టరేట్ అందుకున్నారు. బాలు వ్యాయామ విద్యలో ప్రొఫెసర్ జి.సత్యనారాయణ పర్యవేక్షణలో హిస్టారికల్ ప్రాస్పెక్టివ్స్, ప్రో కబడ్డీ-ఏ స్టడీ అనే అంశంపై పరిశోధన చేశారు. శారద ప్రొఫెసర్ అంజయ్య పర్యవేక్షణలో ములుగు జిల్లాలోని గిరిజనులు యొక్క సామాజిక, ఆర్థిక పరిస్థితుల్లో మార్పు గురించి అధ్యయనం చేసి డాక్టరేట్ సాధించారు. బాలు మొదటి నుంచి క్రీడలపై ఉన్న మక్కువతో గ్రామంలోని క్రీడాకారుల సహకారంతో కబడ్డీలో జాతీయ స్థాయిలో రాణించి 2008లో డీఎస్‌సీలో పీఈటీగా ఉద్యోగం సాధించాడు. ప్రస్తుతం పానగల్లు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పీఈటీగా పని చేస్తున్నాడు. ఈసందర్భంగా బాలు మాట్లాడుతూ 2000 సంవత్సరం నుంచి మా గ్రామ క్రీడాకారులైన యడవల్లి రాంబాబు, అయ్యప్పరెడ్డి, గోవిందరెడ్డి, బాలాజీ, వెంకట్‌రాం, భీమ్లా తదితరుల సహకారంతో క్రీడల్లో ఎదిగానని అయినా చదువులో నిర్లక్ష్యం చేయకుండా ప్రాధాన్యత ఇచ్చి పీహెచ్‌డీ చేయాలనే నా ఆశయాన్ని ప్రొఫెసర్ సత్యనారాయణ ద్వారా నెరవేర్చుకున్నా అన్నారు. గ్రామీణ ప్రాంతంలోని గిరిజన కుటుంబంలో జన్మించిన అన్నాచెల్లెలు ఒకే సారి ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందడం పట్ల పలువురు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# ముగ్గురు కుటుంబ సభ్యులకు ఒకేసారి పిహెచ్‌డి పట్టాలు



చండూరు,1నవంబర్,ప్రభాతవార్త : మంగళవారం సాయంత్రం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జరిగిన 83వవ స్నాతకోత్సవంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు పిహెచ్‌డి పట్టాలు అందుకున్నారు. చండూరు అంగడిపేటకు చెందిన డా.ఐ.రమాదేవి, డా. నిర్మలానందం, డా.చిదానందంలు ఈ ఘనత సాధించారు. వీరి అగ్రజుడు డా.ఐ సచ్చిదానందం కూడా పిహెచ్‌డి సాధించారు.దీంతో ఈ కుటుంబానికి చెందిన నలుగురు తోబుట్టువులు డాక్టరేట్లు పొందిన అరుదైన రికార్డును నెలకొల్పారు. బిబి నగర్ ఆర్మీ మహిళా డిగ్రీ కళాశాలలో తెలుగు అధ్యాపకురాలిగా రమాదేవి పనిచేస్తున్నారు. ఆంధ్రమహాభారతం-వ్యక్తిత్వ వికాసం అనే అంశంపై ఆచార్య వారిజారాణి పర్యవేక్షణలో ఈమె తన పరిశోధన కొనసాగించారు. ఇక డా.ఐ సచ్చిదానందం హయత్ నగర్ మైనార్టీ గురుకుల కళాశాలలో జూనియర్ లెక్చరర్‌గా పనిచేస్తున్నారు.ఈయన ఆచార్య సాగికమలాకర్ శర్మ పర్యవేక్షణలో చండూరు సాహితిమేఖల సాహిత్య సేవ అనే అంశంపై పరిశోధించారు. డా.చిదానందం రంగారెడ్డి జిల్లా తిప్పాయిగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో తెలుగు భాషోపాధ్యాయులుగా పనిచేస్తున్నారు.ఈయన డా.ఎస్ రఘు పర్యవేక్షణలో పెన్నా శివరామకృష్ణ సాహిత్య అధ్యయనం అనే అంశంపై పరిశోధించారు.ఈ ముగ్గురు యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ నుండి జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్‌కు ఎంపికైన ప్రతిభావంతులు కావడం విశేషం. ఈ కుటుంబ సభ్యులందరూ తెలుగు భాష, సాహిత్యం, పరిశోధన రంగాల్లో అందెవేసిన చేయిగా గుర్తింపు పొందారు. అంగడిపేటకు చెందిన ఈ ముగ్గురికి ఉస్మానియా విద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య రవీందర్ మంగళవారం పిహెచ్‌డి పట్టాలు అందించారు.పిహెచ్‌డి అవార్డులు అందుకున్న సందర్భంగా వీరిని పలువురు అభినందించారు. సాహితి మేఖల అధ్యక్ష ,కార్యదర్శులు అంబటిపూడి సుబ్రమణ్య శాస్త్రి, పున్న అంజయ్య, వ్యవహర్త మంచుకొండ చిన్న భిక్షమయ్య, సభ్యులు మద్దోజు వేంకట సుధీర్‌బాబు, 5వ వార్డు కౌన్సిలర్ అనంత మంగమ్మ గిరిధర్, తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# బిఆర్ఎస్ నుంచి 150 మంది కాంగ్రెస్‌లో చేరిక



నల్లగొండ అర్బన్, నవంబర్ 01, ప్రభాతవార్త : నల్లగొండ పట్టణంలో వివిధ వార్డులకు చెందిన 150 మంది బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలోచేరారు. బుధవారం ఎంపి కోమటిరెడ్డి వెంకటిరెడ్డి క్యాంపు కార్యాలయంలో 2వ వార్డు పానగల్ నుంచి 50 మంది యువకులు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్ముల మోహన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య ఆధ్వర్యంలో కౌన్సిలర్ బుర్రి రజిత యాదయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన వారికి హస్తం కండువా కప్పికాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గుంగలోని యాదయ్య, కొప్పు సత్తయ్య, కొమ్మనబోయిన జానీ, హర్ష తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా నల్లగొండ పట్టణం 17వ వార్డు ఆర్జాలబావి నుంచి 50 మంది బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం నల్లగొండ పట్టణంలోని ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్ముల మోహన్‌రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో కుందూరు జలంధర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. అదేవిధంగా 4వ వార్డు కేశరాజ్‌పల్లి చెందిన 30 మంది బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు స్థానిక కౌన్సిలర్ బోగరి ఆనంద్ సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు.వీరికి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్ముల మోహన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మందడి శ్రీనివాస్‌రెడ్డి, లెంకల రాంరెడ్డి, తిపిరెడ్డిసంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కండువాలు మార్చితే కాసులే కాసులు

### -జంపింగ్‌లకు రోజురోజుకు పెరుగుతున్న గిరాకీ



గుండాల ప్రభాతవార్త : అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కొద్ది చోట మోటా లీడర్లకు డిమాండ్ భారీగా పెరుగుతుంది. ప్రధానంగా ఆలేరు నియోజకవర్గంలో ఒక ప్రధాన పార్టీ ఇటీవల చేరిన ఇద్దరు, ముగ్గురు నేతలు తాము పలాన నాయకుడిని పార్టీలో చేర్పిస్తే క్యాడర్ మరింత బలోపేతం అవుతుందని పోటీలో ఉన్న అభ్యర్థికి సానుకూల వాతావరణ మాటలు చెబుతూ రాజకీయాన్ని వ్యాపారంగా మార్చుకుంటున్నారని ఆరోపణ బలంగా వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే పార్టీలో చేరేవారు ఒకరిద్దరైతే పాత క్యాడర్నే వాహనాల్లో ఎక్కించుకొని పోతూ కండువాలు మారుస్తూ కాసులను గుంజుతున్నారన్న ఆరోపణలు బలంగా ఉన్నాయని, దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కదిద్దుకోవాలనే కోణంలో కొంతమంది నేతలు నిత్యం నియోజకవర్గ కేంద్రంలోని అభ్యర్థనిలయాన్ని అడ్డగా ఎంచుకుంటూ నిత్యం కాసులను పోగు చేసుకునే పనిలో నిమగ్నమైనట్లు తెలుస్తుంది. వీరి నాయకత్వంలో కండువాలు మార్చిన నేతలు సైతం తమకు ఫలానా రేటు ఇస్తామని ఆశ కల్పించి ముఖం చాటేస్తుండటంతో తీవ్ర అసంతృప్తితో మండిపడుతున్నట్లు తెలుస్తుంది. పార్టీలో చేర్పించి నాడు చూపించిన అత్యుత్సాహం తిరిగి గ్రామాల్లో పాత క్యాడర్‌తో సయోధ్యం కుదుర్చే ప్రయత్నం చేయకపోగా తీవ్ర అవమానానికి గురి చేస్తున్న సంఘటనలతో కొద్ది రోజులకే విసిగి చెందుతూ తిరిగి మాతృ సంస్థలో చేరేందుకు పాత పార్టీలోని మండల స్థాయి నాయకులతో చర్చలు జరుపుతున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఇది ఇలా ఉండగా పార్టీ మారితే పదవులు, పెద్ద మొత్తంలో డబ్బులు ఆఫర్, స్థాయిని బట్టి రేటు నిర్ణయాలు జరుగుతుండడంతో జోరుగా కండువాలు మారుతున్నాయన్న ఆరోపణ లేకపోలేదు. సింగిల్ విండో డైరెక్టర్లు, మాజీ సర్పంచ్‌లకు రూ.1లక్ష నుంచి మొదలుకొని రూ.5లక్షల వరకు చెల్లిస్తున్నారనే ప్రచారం జరుగుతుంది. ఇదిలా ఉండగా టికెట్ ఆశించి భంగపడ్డ కొంతమంది నేతలు తాము ఇప్పటివరకు లక్షల్లో ఖర్చులు పెట్టుకొని ఆర్థికంగా నష్టపోయామంటూ తమ నష్టాన్ని పూడ్చితేనే తాము ఎన్నికల్లో ప్రచారం చేస్తామంటూ మొండికేస్తుండడంతో టికెట్ దక్కించుకున్న నేతలు తలలు పట్టుకోవడమే కాకుండా మధ్యవర్తుత్వం ద్వారా రాజీ కుదుర్చుకోక తప్పలేని పరిస్థితులు నెలకొన్నాయి. ఇటువంటి నేతలకు లక్షల్లో పోటీలో నిలబడి అభ్యర్థి అప్పజెప్పి బ్రతిమిలాడుకొని ప్రచారంలోకి తీసుకుపోవాల్సి దుస్థితి నెలకొన్నట్లు విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ఎన్నికల సమయంలో పార్టీ కండువా మార్చితే చాలు కాసుల పంట పండుతోంది. చోట మోటా లీడర్లను పార్టీలో చేర్చుకోవడానికి నేతలు ఉవిళ్లూరుతున్నారు. ప్రస్తుతం ఉన్న పార్టీని వీడి తమ పార్టీలోకి వస్తే ప్రభుత్వం ఏర్పడిన తరువాత పదవులతో పాటు మొత్తంలో డబుల్ ఆఫర్ చేస్తున్నట్లు తెలుస్తోంది. లీడర్ల స్థాయిని బట్టి రేటు నిర్ణయిస్తూ నిత్యం పెద్ద సంఖ్యలో లీడర్లను చేర్చుకుంటున్నారు. లీడర్ల ఎక్కువ మంది తమ వెంట వస్తే గెలుపు ఖాయమని భావిస్తున్న అభ్యర్థులు పెద్ద మొత్తంలో డబ్బులు కుమ్మరించి మరీ నేతలను కొనుగోలు చేస్తున్నారు. తక్కువలో తక్కువ రూ.1లక్ష నుంచి రూ.5లక్షల వరకు నేతలకు చెల్లిస్తున్నారంటే లీడర్లకు గిరాకీ ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. నామినేషన్ గడువు సమీపిస్తున్న తరుణం కొద్దిమంది కండువాలు మార్చే నేతలకు, కార్యకర్తలకు ఫుల్ డిమాండ్ పెరుగుతుంది.

# పార్టీ ఎన్నికల ప్రచారంలో శ్రేణులందరూ పాల్గొనా

## మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు



**మిర్యాలగూడ క్రైం, నవంబర్ 1 ప్రభాతవార్త :** ఈనెల 30న నిర్వహించే శాసనసభ సాధారణ ఎన్నికల్లో భాగంగా మిర్యాలగూడ నియోజకవర్గంలోని మిర్యాలగూడ పట్టణ వార్డుల్లో బిఆర్ఎస్ నిర్వహించే ఎన్నికల ప్రచారంలో పార్టీ శ్రేణులంతా పాల్గొనాలని బిఆర్ఎస్ అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన వార్డు కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జిలు, ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికి అందించేందుకు ప్రకటించిన ఎన్నికల ప్రణాళికను గడపగడపలకు ప్రచారం చేయాలన్నారు. రైతుభీమా తరహాలోనే తెల్లరేషన్‌కార్డు కలిగిన అర్హులైన మహిళలందరికి ఐదు లక్షల కెసిఆర్ భీమాతో పాటు పేద మహిళలకు సౌభాగ్యలక్ష్మి పథకం ద్వారా 3వేలు జీవనభృతి, 400లకే గ్యాస్‌సిలిండర్, అన్నపూర్ణపథకం ద్వారా 93లక్షల మంది రేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ, అసరా పెన్షన్ల పెంపు, ఆరోగ్యరక్ష పథకం కింద 15లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం తదితర పథకాలపై ఇంటింటికి విస్తృత ప్రచారం చేయాలన్నారు. వార్డు కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జిలు, ముఖ్యకార్యకర్తలు, పార్టీ అనుబంధ సంఘాల బాధ్యులు సమన్వయం చేసుకుంటూ అన్ని వర్గాల ప్రజలను కలిసి పట్టణంలో పెండింగ్ సమస్యలతో పాటు అభివృద్ధిని కొనసాగించాలంటే బిఆర్ఎస్‌కి అండగా ఉండాలని కోరారు. ప్రచారాన్ని పార్టీ జెండాలు, ఎన్నిల ప్రచార కరపత్రాలతో పాటు, అయా వార్డుల్లో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ కోలాటాలు, నృత్యాలతో పండుగ వాతావరణంలో ఉత్సాహంగా జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, వైస్ చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు(విష్ణు), ఎఎంసి మాజీ వైస్‌చైర్మన్ యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ పట్టణ ప్రధానకార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, పార్టీ కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జిలు, ముఖ్య కార్యకర్తలు, పార్టీ అనుబంధ సంఘాల బాధ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికలో నిర్వహణలో పిఓ ఏపీఓల పాత్ర చాలా కీలకమైనది

## జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ హనుమంతు




**భువనగిరి ప్రభాతవార్త :** ఎన్నికల నిర్వహణలో పిఒ, ఏపిఒల పాత్ర చాలా కీలకమని, ఈవీఎం యంత్రాల పనితీరుపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు, కే. జెండగే ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. బుధవారం నాడు భువనగిరి పట్టణంలోని వెన్నెల కాలేజీలో భువనగిరి, ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రెసైడింగ్ అధికారులకు పోలింగ్ విధానం, ఈవీఎం యంత్రాల పనితీరుపై జరిగిన రెండవ రోజు శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ ప్రక్రియ నిర్వహించేందుకు ప్రిసైడింగ్ అధికారులకు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమాలకు సంబంధించిన పూర్తి మెటీయల్ మీకు అందించడం జరిగిందని, పోలింగ్ రోజు నిర్వహించే విధులపట్ల, ఇవిఎం యంత్రాలు పట్ల పూర్తి అవగాహన పొందాలని, ఎలాంటి సందేహాలు ఉన్నా నివృత చేసుకోవాలని, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వి.వి ప్యాట్లను పోలింగ్ కేంద్రాలలో అమర్చడం, మాక్ పోలింగ్ నిర్వహణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ప్రిసైడింగ్ అధికారుల హ్యాండ్ బుక్‌లోని ప్రతి అంశాన్ని తెలుసుకొని ఉండాలని. ప్రిసైడింగ్ ఆఫీసర్ హ్యాండ్ బుక్‌లో సూచించిన విధంగా మొత్తం పోలింగ్ సామాగ్రిని పొందాలని. ఫారములు, కవర్స్, మెటీరియల్స్, మాక్ పోల్ సర్టిఫికెట్ ఇచ్చే విధానంపై, ఇవిఎం యంత్రాలలో క్లోజ్, రిజల్ట్, క్లియర్ వ్యవస్థలపై, వీవీప్యాట్‌లో 7సెకన్లలో వచ్చే స్లిప్స్‌పై, పోల్ జరిగే సందర్భంలో కంట్రోల్ యూనిట్, వీవీప్యాట్, బ్యాలెట్ యూనిట్లలో ట్రబుల్ షూట్స్‌పై అవగాహన పొందాలని, మాక్‌పోల్ సందర్భంగా కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్లలో ఏదైనా పనిచేయకపోయినా దానిని మాత్రమే మార్చాలని, పోలింగ్ జరిగే సందర్భంలో మాత్రం ఏది పనిచేయకపోయినా అన్నింటిని మార్చాలని. ఈ సందర్భంగా మాక్ పోల్ తిరిగి నిర్వహించాలి, కానీ ఒక్కొక్క అభ్యర్థికి ఒక ఓటును మాత్రమే వేయించాలని తెలిపారు. పోలింగుకు 90నిమిషాల ముందు మాక్‌పోల్ నిర్వహించాలని, మాక్‌పోల్ సమయంలో కనీసం 50ఓట్లు వేయాలని, నిర్ణీత సమయానికి పోలింగ్ ప్రారంభయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఓటింగు గోప్యత నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని, బ్యాలెట్ గోప్యతను కాపాడే విధంగా ఓటింగ్ కంపార్ట్మెంట్లను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పోలింగ్ స్టేషన్ ప్రాంతం, ఓటర్ల వివరాలు తెలిపే నోటీసులు బోర్డులు, ఫారం-7లో పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాని పోలింగ్ స్టేషన్ బయట ప్రదర్శించాలని, ఓటర్లుకు అవసరమైన సహాయం అందించడానికి బూత్ లెవల్ ఆఫీసర్ల ద్వారా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. పోలింగ్ సందర్భంలో వచ్చే టెండర్ ఓటు, ఛాలెంజ్ ఓటు, టెస్ట్ ఓట్లపై అవగాహన పెంచుకోవాలని, పోలింగ్ పూర్తయిన తర్వాత కంట్రోల్ యూనిట్‌లో క్లోజ్ బటన్ పోలింగ్ ఏజెంట్ల ముందు చేసి డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. ప్రిసైడింగ్ ఆఫీసర్ హ్యాండ్ బుక్‌లోని సూచనలు ప్రకారం అన్ని పత్రాలను సీల్ చేయాలని తెలిపారు. శిక్షణ కార్యక్రమాలలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు పోలింగ్ విధుల పట్ల అవగాహన కల్పించారు. జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్స్, అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్స్ ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు.





# కర్ణాటక ఎన్నికల ఫలితాలు తెలంగాణ రాష్ట్రానికి పోలికలు లేనటువంటివి

## రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యుడు దబ్బేటి శైలజ, జంగ శ్రీను





**మోత్కూరు, ప్రభాతవార్త :** కర్ణాటక రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిజెపి ఓడించి కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి అక్కడ ఉన్న బిజెపి ప్రభుత్వం వైఫల్యం కారణమని ఆ రాష్ట్రానికి తెలంగాణ రాష్ట్రానికి పొంతన లేని విషయాలను కాంగ్రెస్ నాయకులు మాట్లాడడం సరైనది కాదని రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు దబ్బేటి శైలజ, జంగ శ్రీను అన్నారు. బుధవారం ప్రభాతవార్తతో వారు మాట్లాడుతూ..కర్ణాటక రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం చేసినటువంటి ప్రజా వ్యతిరేక విధానాలు రైతు వ్యతిరేక విధానాలు పారిశ్రామిక వ్యతిరేక విధానాలతో బిజెపికి ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ పార్టీని ఎన్నుకున్నారు తప్ప తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పథకాలు రైతు సంక్షేమ పథకాలు ప్రజా పారిశ్రామిక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు అనుగుణంగా నడుచుకున్నటువంటి టిఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు లేరని వారు అన్నారు. కేవలం బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌ను దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రాష్ట్రంతో పోల్చి కెసిఆర్‌కు వ్యతిరేకంగా మాట్లాడడం ప్రజలు సహించరని తెలంగాణ రాష్ట్రంలో జరిగే ఎన్నికల్లో టిఆర్ఎస్ ప్రభుత్వానికి అధికారం చుడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో గాదరి కిషోర్ కుమార్‌ను గెలిపించడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తుంగతుర్తి నియోజకవర్గంలో ఉన్న దళితులందరికీ దళిత బంధు ఇస్తానని హామీ ఇచ్చారని అంతేకాకుండా బీసీబంధు, మైనార్టీబంధు, గృహలక్ష్మి పథకాలను దశలవారీగా అమలు చేస్తూ ఆసరా పెన్షన్లను వృద్ధాప్య పెన్షన్లను దశలవారీగా పెంచుతానని హామీ ఇచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు సంపూర్ణంగా నమ్మి నియోజకవర్గంలో గాదరి కిషోర్ కుమార్‌కు బ్రహ్మరథం పడుతున్నారని వారు తెలిపారు. మోత్కూరు అడ్డగూడూరు మండలాల్లో గాదరి కిషోర్ కుమార్‌కు భారీ మెజార్టీ రావడం ఖాయమని కార్యకర్తలు నాయకులు సమన్వయంతో పని చేస్తున్నారని వారి అభిప్రాయపడ్డారు. ఏ ఒక్కరోజూ రైతు క్షేమాన్ని ఆశించని కాంగ్రెస్ ప్రభుత్వానికి మూడోసారి ఓడించడం ఖాయమని అన్నారు. రైతులకు 24గంటల కరెంటు ఇస్తూ రైతు ప్రభుత్వంగా తెలంగాణ రాష్ట్రంలో నిలిచిన ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీగా నిలించిదని వారు తెలిపారు. ఈ ఎన్నికల్లో రైతు భీమా రైతు సంక్షేమ పథకాలు రైతుబంధు పథకాలను రైతులకు వివరిస్తున్నట్లు తెలిపారు.

# ఆకట్టుకున్న ఐటీబీపీ బలగాల పోలీసు కవాతు



**మునగాల, ప్రభాతవార్త :** బుధవారం సాయంత్రం 4:30 గంటల నుండి రానున్న అసెంబ్లీ ఎలక్షన్ గురించి మునగాల మండల పరిధిలో గల నారాయణ గూడెం, కొలకోవా, నర్సింహులగూడెం గ్రామాలలో కేంద్ర ఐటీబీపీ బలగాలతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కవాతు నిర్వహించడం జరిగింది. ఈ కవాతుకు కోదాడ డిఎస్పి ప్రకాష్, మునగాల సిఐ వీరరాఘవులు, ఎస్ఐ లోకేష్, 32 ఐటీబీపీ సిబ్బంది, మునగాల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.






## కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా తోటపల్లి కలమ్మ నియామకం

*కొండమల్లేపల్లి 01 ప్రభాతవార్త*

మండల కేంద్రంలో బుధవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉట్కూరి వేమన్‌రెడ్డి అధ్యక్షతన స్థానిక ఎంపిపి కార్యాలయంలో ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్‌రెడ్డి మరియు దేవరకొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నేనావత్ బాలునాయక్ సమక్షంలో కొండమల్లేపల్లి పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా తోటపల్లి కలమ్మను నియామకం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం తమ శక్తి వంచన లేకుండా కృషి చేసి అభ్యర్థి గెలుపునకు తోడ్పాటు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కాసర్ల



వెంకటేశ్వర్లు, దేవరకొండ మున్సిపాల్టీ చైర్మెన్ ఆలంపల్లి నరసింహ, చిత్రియాల పిఏసిఎస్ చైర్మెన్ జాలే నరసింహారెడ్డి, పున్న వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు ఖైజర్‌ఖాన్, బక్కులు, ఎంపిటిసి జగన్నాయక్, రాణి రాజు నాయక్, శ్రీనివాస్, పాండు, మొత్యా తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ల ప్రక్రియకు పకడ్బందీగా ఏర్పాట్లు

### 5గంటల పాటు వాహనాల దారి మళ్లింపు

*మిర్యాలగూడ క్రైం,నవంబర్ 1 ప్రభాతవార్త*

అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఈనెల 3 నుండి జరిగే నామినేషన్ల ప్రక్రియకు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు మిర్యాలగూడ డిఎస్‌పి పి.వెంకటగిరి బుధవారం తెలిపారు. మిర్యాలగూడ నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద నామినేషన్ ప్రక్రియకు సంబంధించిన ఏర్పాట్లను ఒన్‌టౌన్ సిఐ రాఘవేందర్, అర్డీఓ కార్యాలయ డిఎఓ రాధ, తహశీల్దార్ హరిబాబుతో కలిసి పరిశీలించారు. ఈనెల 3 నుండి నామినేషన్ ప్రక్రియ ప్రారంభం కానుండడంతో రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద ఇరువైపుల 100మీటర్ల పరిధిలో మార్కింగ్ చేయనున్నట్లు తెలిపారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు వాహనాల రాకపోకలను దారి మళ్లింపు చేయనున్నట్లు తెలిపారు. అర్డీఓ కార్యాలయం వద్ద 144సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. ఖమ్మం, కోదాడ, దాచేపల్లి, దామరచర్ల నుంచి వచ్చే వాహనాలు బైపాస్‌మీదుగా



హనుమాన్‌పేట నుండి వెళ్లాల్సి ఉంటుందన్నారు. నామినేషన్ వేసేందుకు వచ్చే అభ్యర్థి,ప్రతిపాదించే వారి వాహనాలను ఎన్నికల నియమ నిబంధన మేరకు అనుమతించనున్నట్లు తెలిపారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద భారీ బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మిర్యాలగూడ డిఎస్‌పి వెంకటగిరి అధ్వర్యంలో ముగ్గురు సిఐలు, 9మంది ఎస్‌ఐలు, మహిళ ఎస్‌ఐలు, ముగ్గురు ఎఎస్‌ఐలు, హెడ్‌కానిస్టేబుళ్లు 12మంది, పోలీస్ కానిస్టేబుళ్లు, హోంగార్డులు 40మంది బందోబస్తులో పాల్గొంటారని అయన తెలిపారు. ప్రజలు సహకరించాలని కోరారు.

## కాంగ్రెస్ జిల్లా అధికారప్రతినిధిగా జీడయ్యయాదవ్

*మిర్యాలగూడ క్రైం,నవంబర్ 1 ప్రభాతవార్త*

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికారప్రతినిధిగా యువనేత పగిడి జీడయ్యయాదవ్‌ను నియమించారు. ఈ మేరకు బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్ నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జీడయ్యయాదవ్ మాట్లాడుతూ సిఎల్‌పి మాజీ నేత కుందూరు జానారెడ్డి సూచన మేరకు టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, నల్లగొండ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిల అదేశాల మేరకు ఈ నియామకం జరిగిందని, గతంలో పార్టీ విద్యార్థి సంఘం నాయకుడిగా పనిచేయడంతో పాటు పార్టీలో క్రమశిక్షణ గల కార్యకర్తగా ఉన్న తన నియామకానికి సహకరించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్‌నాయక్, దామరచర్ల మండల పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ తదితర ముఖ్య నేతలకు ధన్యవాదలు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌లో పార్టీ అధికారంలోకి వస్తుందని, కాంగ్రెస్



పార్టీ ఎన్నికల మేనిఫెస్టో బాటు, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తన శక్తి మేరకు కృషి చేస్తానన్నారు. అనంతరం అయనను మండల పార్టీ ప్రధానకార్యదర్శి అల్లం నాగరాజుయాదవ్, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు హరిప్రసాద్‌నాయక్, అడావత్ నాగునాయక్, బిక్కునాయక్, ఖాదర్, గోవిందరాజు తదితరులు అభినందించారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

*మోటకొండూర్ ప్రభాతవార్త:*



మోటకొండూర్ మండలం దిలవర్ పూర్ గ్రామానికి చెందిన కందుకూరు నర్సయ్య ఇటీవల మరణించగా ఈ విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర నాయకులు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పన్నాల మల్లారెడ్డి ఫౌండేషన్ ద్వారా 50 కేజీల బియ్యన్ని వారి కుటుంబానికి సభ్యులకు బుధవారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ జిలనఆల కార్యదర్శి పీసరి తిరుమల్ రెడ్డి, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గంగారపు నరేష్, బీజేపీ మండల కార్యదర్శి గాజుల బాలరాజు గౌడ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు ఆనంతుల పాండు, రంగారెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షులు గాజుల ప్రవీణ్, బీజేపీ మండల కార్యవర్గ సభ్యులు బండి కిషన్, బూత్ అధ్యక్షులు సీసా సత్యనారాయణ, క్యాసగల్ల నర్సింహులు, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి కాస్యగల మహేందర్, బీజేపీ సీనియర్ నాయకులు పల్ల జితేందర్ రెడ్డి, క్రాంతి కుమార్, నిశాంత్, ప్రశాంత్, శేఖర్, నరేష్, భరత్, క్రాంతి, వంశీ, బాబురావు, శరత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొల్లూరి వెంకటేష్‌కు ఓయూ డాక్టరేట్

*మోటకొండూర్ ప్రభాతవార్త:*



వందేళ్ల చరిత్ర కలిగిన ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పట్టాను మండల కేంద్రానికి చెందిన కొల్లూరి వెంకటేష్ అందుకున్నారు. మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీ విశ్వవిద్యాలయం ఠాగూర్ ఆడిటోరియంలో 83వ స్నాతకోత్సవం సందర్భంగా రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళసై సౌందర్య రాజన్, ప్రపంచ ప్రఖ్యాత సాఫ్ట్వేర్ కంపెనీ ఆడోబా అధినేత శాంతన్ నారాయణ్‌ల చేతుల మీదుగా కొల్లూరు వెంకటేష్ పిహెచ్‌డీ పట్టాను అందుకున్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో ఎంప్లాయ్ వెల్ఫేర్ మేనేజ్మెంట్ ప్రాక్టీస్ ఇన్ పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్స్ ఏ స్టడీ ఆఫ్ ఏపీఎస్‌ఆర్టీసీ అనే అంశంపై ప్రొఫసర్ జి.శివరామ శర్మ పరివేక్షణలో పీహెచ్‌డీ తీసిస్ పూర్తి చేసి గ్రంధాన్ని సమర్పించారు. ఉస్మానియా యూనివర్సిటీ ఎగ్జామినేషన్ అధికారులు గ్రంధాన్ని పరిశీలించి డాక్టర్ పట్టాను ప్రధానం చేశారు. పిహెచ్‌డి పట్టాను అందుకున్న వెంకటేష్‌కు యూనివర్సిటీ ప్రొఫెసర్లు విద్యార్థులు పలువురు అభినందించారు. తనకు సహకరించిన ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు

*రామన్నపేట, నవంబరు1 ప్రభాతవార్త*



మండలంలోని జనంపల్లి గ్రామం నుండి పలువురు బిఆర్ఎస్ నాయకులు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో బిఆరెస్ గ్రామశాఖ అద్యక్షులు బండా దామోదర్‌రెడ్డి, మాజీ సర్పంచి చల్లమల్ల చెన్నకృష్ణారెడ్డి, కుకుడాల సత్తిరెడ్డి, కుకుడాల శేఖర్‌రెడ్డిలతో పాటు పలువురు నాయకులు చేరగా వారికి నకిరెకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం కాంగ్రెస్ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పారీ అధికారంలోకి రావడం ఖాయమని, నకిరెకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్ది వేముల వీరేశం భారీ మెజారీటితో గెలుపొందడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అద్యక్షులు చలమల్ల లింగారెడ్డి, ఉపాద్యక్షులు పబ్బు వెంకటేశం, పల్లపు రాములు, అక్కెనపల్లి నగేష్, బొంత మల్లేష్, చొప్పరి మల్లేష్, గట్టు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బాదిత కుటుంబానికి ఆర్థికసహాయం అందించిన దైద రవీందర్



*రామన్నపేట, నవంబరు1 ప్రభాతవార్త*

మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు దొర్నాల యాదిరి సతీమణి మమతకు ఇటీవల గుండెకు సంబందించి శస్త్రచికిత్స జరగడంతో బుదవారం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ దైద రవీందర్ ఆ కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం 5000వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆయన వెంట గార్లపాటి రవీందర్‌రెడ్డి, అప్పం రామేశ్వరం, మిర్యాల మల్లేషం, మదుసూధన్‌రెడ్డి, అప్పం గోయల్, గజ్జి మణి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

*కొండమల్లేపల్లి 01 ప్రభాతవార్త*



మండల కేంద్రంలో బుధవారం నాడు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలునాయక్ సమక్షంలో వివిధ పార్టీల నుండి వచ్చిన కుటుంబాలను ఆయన కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలవబోతుందని నియోజకవర్గంలో వివిధ పార్టీల నుండి సనామిలా వచ్చి పార్టీలో చేరుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరిని పార్టీ ఖచ్చితంగా గుర్తిస్తుందని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు సమిష్టిగా పోరాడి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని తెలిపారు. నామినేషన్ వేసే వరకు వివిధ పార్టీల ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు కూడా కాంగ్రెస్ పార్టీలోకి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దూదిపాల శ్రీధర్‌రెడ్డి, దేవరకొండ మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నరసింహ, పిఏసిఎస్ చైర్మెన్ జాలె నరసింహారెడ్డి, పున్న వెంకటేశ్వర్లు, వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షుడు వేమన్‌రెడ్డి, రాజునాయక్, జగన్ నాయక్, మంగ్యా నాయక్, సురేష్, శ్రీనివాస్ యాదవ్, ముత్యాలు, ఖైసర్ ఖాన్, బక్కలయ్య పాల్గొన్నారు.

# ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడిని ఖండిస్తున్నాం

**ఆలేరు, నవంబర్ 1, ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీ హత్యా రాజకీయాలు మానుకోవాలని ఆ పార్టీ తీరు మార్చుకోకపోతే ప్రజా క్షేత్రంలో తగిన రితిలో బుద్ధి చెబుతామని ఆలేరు బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ మార్కెట్ కమిటీ వైస్ పోరెడ్డి శ్రీనివాస్‌లు అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలో స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఈ సందర్భంగా మాట్లాడుతూ మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిపై ప్రచారంలో ఉండగా కత్తితో దాడి చేయడం హేయమైన చర్య అంటూ తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీలు ఓటమి భయంతోనే దాడులను పాల్పడుతున్నారని ఖబర్దార్ కాంగ్రెస్ నాయకుల్లారా అని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో బౌతిక దాడులు ఆస్కారం లేదు అంటూ మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బేతి రాములు, ఏఎంసీ డైరెక్టర్ పత్తి వెంకటేస్, గ్రంథాలయ డైరెక్టర్ ఆడెపు



బాలస్వామి, మాజీ సర్పంచ్ చింతకింది మురళి, యూత్ అధ్యక్షులు పూల శ్రవణ్, దయ్యాల సంపత్, డాక్టర్ మురహరి, చిమ్మి శివమల్లు, ఈశ్వర్, వినయ్, ఎండీ ఫయాజ్, కర్రే అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన శక్తి మండల నూతన కమిటీ ఎన్నిక

**పెన్‌పహాడ్, నవంబర్ 1, ప్రభాతవార్త:**

పెన్‌పహాడ్ మండలంలో గిరిజన యువ నాయకులను గిరిజన శక్తి సంఘంలో ఆహ్వానించడం జరిగింది. బుధవారం గిరిజన శక్తి పెన్‌పహాడ్ మండల అద్యక్షులు నూనవత్ రవిలాల్ నాయక్ చేతుల మీదగా గిరిజన శక్తి రాష్ట్ర నాయకులు వెంకటేష్‌నాయక్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. కమిటీలో సభ్యులుగా చేరిన వారి వివరాలు ఇలా ఉన్నాయి. గిరిజన శక్తి మండల ప్రధాన కార్యదర్శిగా సీతమ్మ తండాకు చెందిన శివనాయక్, గిరిజన శక్తి మండల యువజన అధ్యక్షులగా దుబ్బా తండాకు చెందిన వాసు నాయక్, మండల కార్యదర్శిగా గుడుపుకుంట తండాకు చెందిన బాస్కర్‌నాయక్, సీతమ్మ తండా అధ్యక్షులుగా గ్రామానికి చెందిన సైదులు



నాయక్, గుడుపుకుంట తండా అధ్యక్షులుగా తండాకు చెందిన నాగేందర్‌నాయక్, జానారెడ్డి, నగర్ తండా అధ్యక్షులుగా తండాకు చెందిన సందీప్‌నాయక్‌ను నియమించడం జరిగిందని తెలిపారు.

## గౌడ జన హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షునిగా మారగాని మారయ్యగౌడ్

**నూతనకల్, నవంబర్ 1, ప్రభాతవార్త:**

గౌడ జన హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షునిగా మారగాని మారయ్యగౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర అద్యక్షులు విజయకుమార్ గౌడ్ బుధవారం తెలిపారు. అధ్యక్షులుతో పాటు ఉపాధ్యక్షులుగా మొగుళ్ల వెంకన్న ప్రధాన కార్యదర్శి రేసు విజయ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మారాగా రమేష్ కోశాదికారిగా గుండగాని రమేష్, కార్యదర్శిగా కప్పల రమేష్, లింగాల సతీస్, పులుసు వెంకన్నను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా ఎన్నికైన మారయ్య మాట్లాడుతూ గౌడ సంఘ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని నాపై నమ్మకం ఉంచి



మండల అధ్యక్షులుగా ఎన్నికకు సహకరించిన గౌడ సంఘ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌గౌడ్, బుచ్చయ్యగౌడ్, నారాయణగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో అభివృద్ధి కార్యక్రమాలు

**కోదాడ రూరల్ ప్రభాతవార్త:**



దేశంలో ఎక్కడాలేని విధంగా బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుంది అని స్థానిక ఎమ్మెల్యే, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. బుధవారం ఎఆర్ఎఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన నియోజకవర్గ సర్పంచులు ఎంపీటీసీలు, ఉప సర్పంచులు సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ..ఎన్నికలవేళ అభివృద్ధిని సైతం అవహేళన చేస్తూ ప్రచారం చేస్తూ పబ్బం గడుపుతున్న ప్రతిపక్ష పార్టీలు అని అన్నారు. కాంగ్రెస్ పాలిత ప్రభుత్వాలు ఏం అభివృద్ధి చేశాయో ప్రజలకు చెప్పలేని స్థితిలో ఇక్కడి నాయకులు ఉన్నారు అని అన్నారు. కెసిఆర్ పాలనే తెలంగాణ రాష్ట్రానికి రక్షణ అని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి అంటే బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యం అని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రజలు కెసిఆర్ పాలనను బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు కోదాడ నియోజకవర్గంలో మళ్లీ భారీ మెజార్టీతో గులాబీ జెండాను ఎగురవేబోతున్నం అని ఆయన తెలిపారు. అవగాహనతో ఆలోచించి నిర్ణయం తీసుకుని ఓటు వేయాలన్నారు. కోదాడ నియోజకవర్గ ప్రజలకు నేను ఎల్లప్పుడూ సేవకుడినే అని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు సుంకర అజయ్ కుమార్, ఎంపీపీ చింత కవిత రాధారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పల్లా నర్సిరెడ్డి, తొగర రమేష్, కాసాని వెంకటేశ్వర్లు, ఆయా మండలాల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో పోలీస్ కవాతు

**నూతనకల్, నవంబర్ 1, ప్రబాతవార్త:**



రానున్న ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా బుధవారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలో ఆయా గ్రామాల్లో తుంగతుర్తి సీఐ బ్రహ్మం మురారి స్థానిక ఎస్ఐ సీహెచ్ నరేష్ పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రశాంతంగా ఓటు హక్కులను వినియోగంచుకోవాలని గ్రామాల్లో ఎటువంటి అల్లర్లు సృష్టించిన వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ

**నడిగూడెం, నవంబర్ 1 ప్రభాతవార్త:**

మండలంలోని సిరిపురం గ్రామంలో బుధవారం కార్మికుల శిక్షణలో భాగంగా విద్యార్థులకు హెల్మెంట్స్, టీషర్టులు, నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. 15 రోజుల పాటు లేబర్ ట్రైనింగ్ ఇచ్చారు. రోజుకు రూ.300 చొప్పున స్కాలర్‌షిప్‌లు అందజేశారు. సర్టిఫికేట్‌లు కూడా అందజేసినట్లు ఇచ్చిన శిక్షణా టీచర్ కరుణ సాగర్ తెలిపారు. శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్య క్రమంలో మేకల నాగరాజు, పాండు, బుచ్చిరాములు తదతరులు పాల్గొన్నారు.



# సూర్యాపేట వార్త

## చంద్రబాబు నాయుడు విడుదల పట్ల నాయకులు హర్షం

**పెన్‌పహాడ్, నవంబర్ 1, ప్రభాతవార్త:**



టీడీపీ పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ కేసులో అరెస్టు 53 రోజులు జైల్లో ఉండి విడుదలైన సందర్భంగా టీడీపీ మండల పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి బాణసంచా కాల్చి సంబరాలు నిర్వహించి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్ష, కార్యదర్శులు శెట్టిపల్లి సైదులు రాయిరాలవంశీ, మాట్లాడుతూ తెలంగాణలో రానున్న రోజుల్లో టీడీపీ అధికారం రావడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు షేక్ అలీషాబ్, టీడీపీ నాయకులు చనగాని మల్లయ్య, ఉప్పల సొమ్ములు, మేడి శ్రీనివాస్, కొండమీది గోపయ్య, కొంచం శ్రీను, లక్ష్మీనారాయణ, బీమా, హుస్సేన్, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ నాయకులతో ఎన్నికల సమావేశం

**ఆలేరు, నవంబర్ 1, ప్రభాతవార్త:**



ఆలేరు పట్టణ కేంద్రం రాజకీయ నాయకులతో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఆలేరు రిటర్నింగ్ అధికారి వీరారెడ్డి అధ్యక్షతన బుధవారం రోజున రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళి, నామినేషన్లు ఏ విధంగా పూర్తి చేయాలి, నామినేషన్ పత్రాలను చదివి వినిపిస్తూ సవివరంగా తెలుపనైనది ఎలాంటి పత్రాలు జతపరచాలి, పారం 26 అఫిడవిట్ గురించి, అభ్యర్థుల ప్రచార వాహనాల అనుమతులు, సభల అనుమతులు, సి విజిల్ గురించి సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు బడుగు బహంగీర్, ఎంఎ ఎగ్బల్, సంగి నవీన్, ఎండీ ఫయాజ్, సీసా ప్రవీణ్, మొరిగాడి శ్రీశైలం, జూకంటి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## తిరునగరి శ్రీనివాస్‌కు డాక్టరేట్ ప్రదానం

**ఆలేరు, నవంబర్ 1, ప్రభాతవార్త:**



ఆలేరు పట్టణానికి చెందిన తిరునగరి శ్రీనివాస్ హైదరాబాద్‌లో మంగళవారం సాయంత్రం జరిగిన ఉస్మానియా యూన్సివర్సిటీ 83వ స్నాత కోత్స వంలో డాక్టరేట్ డిగ్రిని అంద . ఉస్మాని యా విశ్వవిద్యాలయం చాన స్లర్, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళసై సౌందరాజన్ సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. స్నాతకోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన భారత ప్రభుత్వ పద్మశ్రీ అవార్డు గ్రహీత, అమెరికాలోని ప్రతిష్టాత్మకమైన అడోబ్ సీఈఓ శాంతను నారాయణ్, ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొపెసర్ డి. రవీందర్ చేతుల మీదుగా శ్రీనివాస్ డాక్టరేట్ డిగ్రిని అందుకున్నారు. జ్ఞానపీఠ అవార్డు గ్రహీత, మహాకవి, పద్మ, భూషణ్, డాక్టర్ సి. నారాయణరెడ్డి సాహిత్యంపై సినారె కవిత్వంలో ప్రయోగాలు ప్రతీకలు అన్న అంశంపై సమగ్ర అద్యయనంతో కూడిన పరిశోధనను ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖ నుండి సీనియర్ ప్రొపెసర్ ఎన్ఆర్ వెంకటేశం పర్యవేక్షణంలో పూర్తిచేసి సిద్ధంత గ్రంథాన్ని సమర్పించినందుకు ఈ డాక్టరేట్ లభించింది. శ్రీనివాస్ తన రచలను పుస్తకాలుగా కూడా ప్రచురించారు. ప్రభుత్వంతో పాటు పలు ప్రముఖ సంస్థల నుండి అనేక అవార్డులను కూడా అందుకున్నారు.

## ఆలేరు ఎన్నికల్లో మూడవసారి ఆశీర్వదించండి

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :

ఆలేరు నియోజకవర్గానికి జరిగే శాసనసభ ఎన్నికల్లో తనను మూడవసారి గెలిపించి అసెంబ్లీకు పంపాలని బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి ప్రజలను కోరారు. బుధవారం మండలంలోని పుల్లాయగూడెం, కూరెళ్ళ, రాఘవాపురం, బస్వాపురం, దుపెల్లి, లింగరాజుపల్లి, పల్లెర్ల, తుక్కాపురం గ్రామాల్లో పార్టీ శ్రేణులతో కలిసి ఆమె విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. గత రెండు ఎన్నికల్లో గెలిపించినందుకు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని అన్నారు. మరింత అభివృద్ధి కోసం ఈ ఎన్నికల్లో తమను గెలిపించాలని ప్రజలను కోరారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన ఎన్నో అభివృద్ధి సంక్షేమాలను అమలు చేసిందని తెలిపారు. ఓడిపోతామనే భయంతో ప్రతిపక్ష పార్టీలు లేనిపోని ఆరోపణలు చేస్తున్నాయని, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రైతులను బిచ్చగాళ్ళుగా చిత్రీకరిస్తూ మాట్లాడడాన్ని ఆమె ఖండించారు. రైతులను కించపరిచే విదంగా మాట్లాడిన రేవంత్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. రైతులను రాజులుగా చేసి వ్యవసాయ రంగాన్ని మరింత అభివృద్ధి పరుస్తామని ఆమె తెలిపారు. మండలంలోని పారుపల్లి, రావిపల్లి గ్రామాలకు



చెందిన యువకులు సర్పంచ్ లగ్గాని రమేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ మోతె పిచ్చిరెడ్డి, సీనియర్ నాయకులు మోతె సోమిరెడ్డి, కల్లూరి రామచంద్రారెడ్డి, కొప్పుల హరిదీప్‌రెడ్డి, మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్, నాయకులు యాస ఇంద్రారెడ్డి, బాషబోయిన ఉప్పలయ్య, యాస కవిత, సోలిపురం అరుణ, గడ్డం దశరథ, సోలిపురం లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ అనుబంధ సంఘాలు నాయకులు పాల్గొన్నారు.

## బీజెపి పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిన గ్రామ యువత

భువనగిరి ప్రభాతవార్త:

కునూర్ గ్రామ బీజేపీ పార్టీ శాఖ యువత ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చేరిన యువకులు మాట్లాడుతూ..కెసిఆర్ ప్రభుత్వం ప్రజలకు ఇస్తున్న సంక్షేమ పథకాలు, నచ్చి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనుల నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని మూడోసారి అత్యధిక మెజారిటీలో గెలుపుకోసం మా వంతు కృషి చేస్తాం అని అన్నారు. పైళ్ల శేఖర్ రెడ్డి వారందరికీ పండుగలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బత్తిని శ్రవణ్ కుమార్, గుండ్ల సతీష్, నుచ్చు మహేష్, గంగదారి కర్ణాకర్, నంగి అనిల్, పాశం సందీప్, పొన్నం నరేష్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ..బిఆర్ఎస్ పార్టీలో జాయిన్ అయినందుకు, కునూర్ గ్రామ యువకులకు కృతజ్ఞతలు తెలుపుతూ గ్రామాలలో అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని గ్రామ అభివృద్ధికి మీ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో



గ్రామ సర్పంచ్ అంకర్ల మురళి గ్రామశాఖ అధ్యక్షులు పాశం మహేష్ ఉపసర్పంచ్ గుండ్ల శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షులు పాశం నాగేంద్రబాబు, మండల పార్టీ అధ్యక్షుడు జనగాం పాండు, ర్యకెల శ్రీనివాస్, గ్రామశాఖ బీసీసెల్ అధ్యక్షులు బత్తిని సాయికుమార్, మాజీ గ్రామశాఖ అధ్యక్షులు వడ్లకొండ వెంకటేష్, పార్టీ కార్యకర్తలు, నుచ్చు సాయి, వడి కృష్ణ, గుండ్ల శివ, వడి నవీన్, వడి ప్రశాంత్, ముల్లె హరీష్, అంగడి రాజు తదితరులు పాల్గొన్నారు.

## పైళ్ల శేఖర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

భువనగిరి ప్రభాతవార్త:

భువనగిరి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి స్థానిక ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆయన కూతురు పైళ్ల మాన్విత రెడ్డి పట్టణంలో పలు వార్డులలో ప్రచారం నిర్వహించారు. గడపగడపకు తిరిగి కరపత్రాలు పంచుతూ తన తండ్రి గత పది సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా పనిచేసి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని ఈ నేపధ్యంలో మూడోసారి వార్డులలో కౌన్సిలర్లు పార్టీ సీనియర్ నాయకులతో కలిసి ప్రచారం చేశారు. రాష్ట్రంలో తిరిగి కెసిఆర్ నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పాటు కాబోతుందని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగడంతో పాటు భువనగిరి నియోజకవర్గంలో ఉన్న పెండింగ్ పనులన్నిటిని పూర్తి చేసుకుందామని అందకు తన తండ్రి శేఖర్ రెడ్డిని గెలిపించాలని మనవితారెడ్డి కోరారు. ప్రచార కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, వార్డు కౌన్సిలర్ క్రాంతి అవంచిక, బషబోయిన రాజేష్, పిఎసిఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర రెడ్డి నాయకులు, అంజత్ అలి, సిద్ధుల పద్మ, బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు ఏవి



కిరణ్, ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, రాచమల్ల రమేష్, గోమారి సుధాకర్ రెడ్డి, కుశంగాల రాజు, జంగయ్య, సున్నం వెంకట్, తాడెం రాజశేఖర్, పెంట నితీష్, నాగారం సూరజ్, నాకోటి నగేష్, ఇండ్ల శ్రీను, మోత్కుపల్లి శివ, అజయ్, బచ్చు శ్రవణ్, రాజేష్, సుభాష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## తనను గెలిపిస్తే భువనగిరిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

భువనగిరి, ప్రభాతవార్త :

ఇంటింటి ప్రచారంలో భాగంగా పట్టణంలోని పోచమ్మవాడ, బ్రాహ్మణవాడ, రెడ్డివాడ, సమర్థ్‌చౌరస్తా, నేతాజీ చౌరస్తాలో ఇంటింటికి తిరిగి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బీజేపీని గెలిపించాలని ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని రాష్ట్రంలో సైతం బిజేపీ అధికారంలోకి రానున్న నేపథ్యంలో భువనగిరి అభ్యర్థిగా తనను గెలిపించాలని కోరారు. గత రెండు సార్లు గెలిచిన ఎమ్మెల్యే ఎటువంటి అభివృద్ధి చేయలేదని, భువనగిరి నియోజకవర్గంలో అనేక సమస్యలు ఉన్నాయని తనను గెలిపించినట్లు అయితే అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాశం భాస్కర్, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్‌మోహన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నర్లా నరసింహారావు, పట్టణ అధ్యక్షుడు పాదరాజు ఉమాశంకర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాయ దశరథ, విజయ్‌భాస్కర్‌రెడ్డి, కార్యదర్శి పంచేద్దుల బలరాం, కౌన్సిలర్ రత్నపురం బలరాం, కవితా నర్సింహాచారి, విజయ్‌కుమార్, సుమ వెంకటేష్, బొర్రా రాకేష్, శివ, పట్నం శ్రీనివాస్, బిజేవైఎం నాయకులు పట్నం కపిల్, పుల్ల శివ, జిల్లా నాయకులు కోళ్ళ భిక్షపతి, రత్నపురం శ్రీశైలం, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు లావణ్య, వై.జయంతి, దొంత సుమిత్ర, మల్లిక, ఉడుత భాస్కర్, రమేష్, నగేష్, కిషన్ జీ, కృష్ణచారి, రామకృష్ణ, ఉషా కిరణ్, ఉపేందర్, కోల్లోజు సతీష్, సంతోష్, దిలీప్, వేణుమాధవ్, శ్రీను, రవీందర్, కిరణ్, శ్రీకాంత్, రాజు, గిరిధర్, పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## యాదాద్రి భువనగిరి వార్త

## తుర్కపల్లి మండలంలో బీఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యక్రమం

తుర్కపల్లి, ప్రభాతవార్త :



తుర్కపల్లి మండలం రుస్తాపురం, కోక్య తండా, పీర్య తండాలో బీఆర్ఎస్ నాయకులు బుధవారం ఇంటింటికి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీవైస్ చైర్మన్ ధనావత్ బిక్కునాయక్, ఎంపీపీ భూక్య సుశీల రవీందర్‌నాయక్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు తేజస్వినికిల్, ఎంపీటీసీలు పలుగుల నవీన్‌కుమార్, గిద్దె కరుణాకర్, సర్పంచ్‌లు భూక్యా సరిత రామోజీ నాయక్, వంకరి లావణ్య నారాయణ, రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి బానోత్ భాస్కర్‌నాయక్, ఏఎంసీ డైరెక్టర్ శ్రీశైలం, వెంకటేశం, మోతిరామ్, మాదాపురం ఉపసర్పంచ్ సీతరాజు, నాయకులు ఇరగదిడ్ల కర్ణాకర్, తదితరులు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ గూటికి ఎంపీటీసీ

తుర్కపల్లి, ప్రభాతవార్త :



తుర్కపల్లి మండల నాగాయిపల్లి బీఆర్ఎస్ ఎంపీటీసీ కోమటిరెడ్డి సంతోష్‌భాస్కర్‌రెడ్డి బుధవారం ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఆయనతో పాటు చిన్న లక్ష్మాపురం వార్డు సభ్యుడు పొట్టిమర్రి తండవాసులు, సుమారు 300ల మంది వివిధ పార్టీల నాయకుడు కోమటిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్‌రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్‌నాయక్, ఎంపీటీసీలు కానుగంటి శ్రీనివాస్‌యాదవ్, మోహన్‌బాబు, డీసీసీ ఉపాధ్యక్షుడు భాస్కర్‌నాయక్, పీఏసీఎస్ మాజీ వైస్ చైర్మన్ పాంగల కిష్టయ్య జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ డొంకని వెంకటేష్, మండల ఓబీసీ అధ్యక్షుడు రామగొని వెంకటేష్‌గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సోన్నాల రఘు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు పట్టు నాయక్, మండల మహిళా విభాగం అధ్యక్షురాలు అయినాల చైతన్య మహేందర్‌రెడ్డి, తిరుమలపురం ఉపసర్పంచ్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఓయూ 83వ స్నాతకోత్సవంలో డాక్టరేట్ పట్టా అందుకున్న కట్ట శేఖర్

వలిగొండ ప్రభాతవార్త:

ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన 83వ స్నాతకోత్సవంలో వలిగొండ మండలంలోని నాగారం గ్రామానికి చెందిన తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ కాలేజ్ లెక్చరర్స్ రాష్ట్ర అధ్యక్షుడు కట్ట శేఖర్ డాక్టరేట్ డిగ్రీ పట్టాను అందుకున్నారు. సంస్కృత విభాగంలో పిహెచ్‌డి పూర్తి చేసిన కట్ట శేఖర్‌కు స్నాతకోత్సవానికి ముఖ్యఅతిధిగా హాజరైన పద్మశ్రీ శాంతన్ నారాయణ్, ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రవీందర్ డిగ్రీని అందజేశారు. కట్ట శేఖర్ డాక్టరేట్ వచ్చిన సందర్భంగా కుటుంబ సభ్యులు, మిత్రులు, గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

# ఎంపి ప్రభాకర్‌రెడ్డిపై దాడి అప్రజాస్వామికం

*నేరేడుచర్లటౌన్ నవంబర్ 1 (ప్రభాతవార్త)*

మెదక్ ఎంపి, సిద్దిపేట జిల్లా దుబ్బాక బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నం అప్రజాస్వామికమని నేరేడుచర్ల మండల, పట్టణ బిఆర్ఎస్ పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు తీవ్రంగా ఖండించారు. బుధవారం స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయాన్ని సాధించడం ఖాయమని ఈ విషయాన్ని జీర్ణించుకోలేని కాంగ్రెస్ పార్టీ ఇలాంటి ఆగడాలకు, హత్యా రాజకీయాలకు పాల్పడుతుందని ఆరోపించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నో త్యాగాలు, ఉద్యమాలు చేసి సాధించుకున్న తెలంగాణలో గత పదేళ్లలో ఎటువంటి హత్యా రాజకీయాలకు, మతఘర్షణలకు తావులేదని గుర్తు చేశారు. రాజకీయాలను మలినం చేసేలా కాంగ్రెస్ పార్టీ చర్యలుఉన్నాయని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో 100 సీట్లకుపైగా గెలుపొంది హ్యాట్రిక్ విజయం సాధించి బిఆర్ఎస్ పార్టీ మరోసారి అధికారం దక్కించుకోవడం ఖాయమన్నారు. ఎంపి ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నానికి పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించామన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు అరిబండి సురేష్‌బాబు, కొణతం సత్యనారాయణరెడ్డి, ఎంపిపి లకుమల్ల జ్యోతిభిక్షం, మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, వైస్ ఎంపిపి తాళ్లూరి లక్ష్మీనారాయణ, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరు సైదులు, కౌన్సిలర్ తాళ్లూరి సాయి, సింగిల్ విండో చైర్మన్ శాఖమూరి శ్రీకాంత్, మత్స్యసహకార సంఘ చైర్మన్ పేరబోయిన వీరయ్య, ఎన్నికల ఇంఛార్జ్ మన్సూర్ అలీ, నాయకులు వల్లంశెట్ల రమేష్‌బాబు, ఇంజమూరి మల్లయ్య, ఇంజమూరి రాములు, పోకబత్తిని రాజేష్, వజ్రం శేఖర్, వేమూరు నారాయణ, పంగ శ్రీను, భరత్, కొణతం చిన లచ్చిరెడ్డి, ఊటుకూరి నటరాజ్, రాంరెడ్డి, అంజయ్య, బూడిద నాగరాజు, వెంకన్న, శేఖర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య కార్మికులకు, ఆర్పీలకు రూ.లక్ష చీరలు, జ్ఞాపికలు పంపిణీ

*నేరేడుచర్లటౌన్ నవంబర్ 1 (ప్రభాతవార్త)*

నేరేడుచర్లలో ఇప్పటికే పలు సేవా కార్యక్రమాలు చేపట్టి పలువురి అభినందనలు పొందిన రావులపల్లి ప్రసాద్ అరుణ దంపతులు బుధవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సుమారు రూ.లక్ష విలువ గల చీరలను, జ్ఞాపికలను మున్సిపాల్టీ పారిశుద్ధ్య కార్మికులకు, ఆర్పీలకు 50 మందికి పంపిణీ చేసి మరోసారి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా రావులపల్లి ప్రసాద్ మాట్లాడుతూ కరోనా సమయంలో పారిశుద్ధ్య కార్మికులు చేసిన సేవలు అమోఘమని వారి సేవలను గుర్తించి వారికి చీరలు పంపిణీ చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమానికి రావులపల్లి ప్రసాద్ సుమారు రూ.లక్ష విలువ గల చీరలు, జ్ఞాపికలు అందజేసినందుకు నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ తరపున ప్రత్యేక అభినందనలు తెలిపారు. గతంలో మున్సిపాల్టీకి వైకుంఠరథం, ఫ్రీజర్లు రావులపల్లి ప్రసాద్ అందజేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ కార్యదర్శి జిలకర రామస్వామి, జోన్ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్మన్ బట్టు మధు, ఛార్టర్ ప్రెసిడెంట్ కొణతం సీతారాంరెడ్డి, ఛార్టర్ కార్యదర్శి రాచకొండ రామ్మోహన్‌రావు, ఎంజెఎఫ్ లయన్ కట్ల శ్రీనివాసరెడ్డి, మాజీ అధ్యక్షులు పోరెడ్డి శ్రీరాంరెడ్డి, కందిబండ శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు కర్రి సూర్యనారాయణరెడ్డి, గుండా సత్యనారాయణ, క్లబ్ సభ్యులు వి.లక్ష్మారెడ్డి, ఎస్‌కె.యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.



# టిడిపి పార్టీ అధిష్టానం ఆదేశానుసారం పని చేయాలి

*నేరేడుచర్లటౌన్ నవంబర్ 1 (ప్రభాతవార్త)*

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశానుసారం కార్యకర్తలందరు కట్టుబడి పని చేయాలని తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులుపాల్వాయి రమేష్ అన్నారు. ఆయన బుధవారం నేరేడుచర్లలో హుజూర్‌నగర్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడుతూఅసెంబ్లీ ఎన్నికల్లో సూచించిన పార్టీకి మద్దతు తెలిపాలని కోరారు. అనంతరం చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్ చేసి 53 రోజుల తర్వాత విడుదలైనప్పటికీ ప్రస్తుత రాజకీయ పరిస్థితుల దృష్ట్యా తెలంగాణలో శాసనసభ ఎన్నికల్లో టిడిపి పోటీ చేయనందున మొక్కవోని ధైర్యంతో పార్టీ అధిష్టానం తీసుకునే నిర్ణయానికి కట్టుబడి సూచించి విధంగా హుజూర్‌నగర్ నియోజకవర్గ అసెంబ్లీ పరిధిలోని అన్ని గ్రామాల పార్టీ కార్యకర్తలు పని చేయాలని ఏకగ్రీవతీర్మానం చేశారు. ఈ సమావేశంలో పట్టణ, మండల టిడిపి అధ్యక్షులు పొనుగోటి జంగారావు, ఇంజమూరి వెంకటయ్య,బెల్లంకొండ రామజోగి, షేక్ అలీ, నేలపట్ల అంజయ్యగౌడ్, పాతకోటి లింగారెడ్డి, పోలగాని సురేష్‌గౌడ్, పచ్చిపాల వెంకన్నయాదవ్, తిరుమలగిరి గోవిందు, రావిరాల లింగయ్య, కొనకంచి సైదులు, నెమ్మాది సుందరయ్య, వెంకట్రామ్‌నాయక్, బొగ్గవరపు వీరభద్రరావు, బొమ్మకంటి బ్రహ్మయ్య, షేక్ లాల్, ఏనుగంటి పుల్లయ్యచౌదరి, యడవెల్లి వెంకటరెడ్డి, నియోజకవర్గంలోని అన్ని మండల, గ్రామ అధ్యక్ష, కార్యదర్శులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# హింసా రాజకీయాలు సరైనవి కావు

## - జడ్పిటిసి సైదిరెడ్డి

*హుజూర్‌నగర్‌రూరల్ నవంబర్ 1 (ప్రభాతవార్త)*

తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల వేళ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన దాడి హింసా రాజకీయాలకు అద్దం పడుతుందని ఇదిసరైంది కాదని హుజూర్‌నగర్ జడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ తహసిల్దార్‌కు కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడి చేసిన వారిపైచర్యలు తీసుకొని చట్టపరంగా శిక్షించాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చి మాట్లాడుతూ ప్రశాంత తెలంగాణ రాజకీయాల్లో కొన్ని శక్తులు కావాలని అధికారబిఆర్ఎస్ నాయకులపై దాడులు చేయడం హేయమైన చర్య అన్నారు. ఈ దాడి వెనుక కాంగ్రెస్ నాయకుల హస్తం ఉన్నట్లు ఆరోపించారు. ప్రజా ప్రతినిధులకు రక్షణ కల్పించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి అబ్దుల్ నబీ, సర్పంచ్‌లు కర్నాటి అంజిరెడ్డి,అద్దంకి సైదేశ్వరరావు, గల్లా సైదులు, కీతా జయమ్మ, గుండెపంగు సౌజన్య, ధనమూర్తి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.






# వైభవంగా గణపతి సహస్రనామ అర్చనలు

*మేళ్లచెరువు నవంబర్ 1 (ప్రభాతవార్త)*

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో బుధవారం సంకష్టహరచతుర్థి సందర్భంగా గణపతిస్వామివారికి సహస్రనామ అర్చనలు, పంచామృతాభిషేకములు, శివపార్వతులకు విశేష అర్చనలు, పూజలు, హారతులు, గుడిసేవలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈకార్యక్రమాల్లో కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, కొంకపాక ధనుంజయశర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ పొందిన మొలుగూరి శ్రీనివాస్

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 1 (ప్రభాతవార్త)*



ఉస్మానియా యూనివర్సిటి 83వ స్నాతకోత్సవంలో భాగంగా హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన మొలుగూరి శ్రీనివాస్ హిస్టరీ విభాగంలో పిహెచ్‌డి పట్టాను పొందారు. ఈయన గతంలో ఏ బయోగ్రాఫికల్ స్టడీ ఆఫ్ కొండా లక్ష్మణ్ బాపూజీ అనే అంశంపై పిహెచ్‌డి పూర్తి చేశారు. ఈ విషయంలో ఉస్మానియా యూనివర్సిటి 83వ స్నాతకోత్సవంలో భాగంగా ఉస్మానియా గౌరవ్ అటిటోరియంలోముఖ్య అతిథిగా విచ్చేసిన అడోబి సిఈవో శాంతన్ నారాయణ (యుఎస్ఏ), ఉస్మానియా యూనివర్సిటి వైస్ ఛాన్సులర్ రవీందర్ దండబోయినల చేతుల మీదుగా హిస్టరీ విభాగంలో పిహెచ్‌డి పట్టాను అందుకున్నారు.

# ప్రజా ప్రతినిధులకు రక్షణ కల్పించాలి

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 1 (ప్రభాతవార్త)*



ఎన్నికల్లో పోటీ చేస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థులకు రక్షణ కల్పించాలని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు. బుధవారం ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ హుజూర్‌నగర్ ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతియుతంగా ఉన్న రాష్ట్రంలో కొన్ని రాజకీయ పార్టీల వెనుక దుష్ట శక్తులు చేరి అధికార నేతలపై దాడికి దిగడం నిరంకుశ విధానాలకుపరాకాష్ట అని అన్నారు. హింసను ప్రోత్సహిస్తున్న వారెవరైనా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ప్రతిపక్షాలు చేసే హింసా రాజకీయాలుప్రజలు గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో అలాంటి వారికి ఓటమి తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్‌గౌడ్, మాజీ ఎంపిపి నర్సింగ్ వెంకటేశ్వర్లు, దొంతిరెడ్డి పద్మ రాంరెడ్డి, యర్రంశెట్టి పిచ్చయ్య, కౌన్సిలర్లు కెఎల్ఎన్ రావు, దొంగరి మంగమ్మ వీరారెడ్డి, కొమ్ము శ్రీను, బోనాల అనిత, పిన్నని సంపత్, మెరిగ సాయి, ఉదారి మురళీకృష్ణ, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌కు రాజీనామా చేసిన మాజీ గ్రంథాలయ చైర్మన్ సంపత్

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 1 (ప్రభాతవార్త)*

హుజూర్‌నగర్ బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు, హుజూర్‌నగర్ గ్రంథాలయ మాజీ చైర్మన్ పిన్నని సంపత్‌కుమార్ బిఆర్ఎస్ పార్టీకి బుధవారం రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. నిరుద్యోగులకు జరుగుతున్న అన్యాయానికి బాధ కలిగి పార్టీని వీడుతున్నట్లు ఆయన తెలిపారు. ఒక నిరుద్యోగిగాగ్రూప్-1 కు పరీక్షకు సిద్ధమవుతున్న తాను రెండుసార్లు ప్రభుత్వ ఎంపిక విధానం సరిగా లేకపోవడంతో ప్రిలిమ్స్ వాయిదా పడ్డందుకు బాధపడుతున్నానన్నారు. నాలుగు సంవత్సరాలుగా పార్టీలో చేరిన దగ్గర నుంచి సహకరించిన ఎమ్మెల్యే సైదిరెడ్డితోపాటు నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## మార్కెట్‌కు అత్యధికంగా ధాన్యం రాక

తిరుమలగిరి 01 (ప్రభాతవార్త)

తిరుమలగిరి మార్కెట్ యార్డుకు అత్యధికంగా వరి ధాన్యం వచ్చింది. బుధవారం మార్కెట్‌కు రైతులు అత్యధికంగా ధాన్యం తీసుకరావడంతో 36,601 బస్తాల ధాన్యం వచ్చింది. సోమవారం మార్కెట్‌కు అత్యధికంగా ధాన్యం రావడంతో ధాన్యాన్ని ఎగుమతి చేయడానికి మంగళవారం సెలవు ఇవ్వడంతో బుధవారం నాడు కూడా అత్యధికంగా ధాన్యం వచ్చింది. ఆర్‌ఎన్‌ఆర్ క్వింటాల్‌కు గరిష్ట ధర రూ. 2140, సాంబ మసూరి గరిష్ట ధర రూ. 2292, కనిష్ట ధర రూ. 2119, ఐఆర్-64 గరిష్ట ధర రూ. 1948, కనిష్ట ధర రూ. 1779 పలికింది. 2న మార్కెట్ యార్డుకు సెలవు : మార్కెట్‌కు అత్యధికంగా ధాన్యం వచ్చినందున ఎగుమతుల దృష్ట్యా, వాతావరణం భారీ తుఫాను హెచ్చరికలు ఉన్నందున వ్యాపారస్తుల కోరిక మేరకు 2న గురువారం నాడు మార్కెట్‌కు సెలవు ప్రకటించారు. రైతులు సెలవు రోజున మార్కెట్‌కు ఏలాంటి ధాన్యం తీసుకరావద్దని మార్కెట్



కార్యదర్శి శ్రీధర్ తెలిపారు. ఒకవేళ రైతులు ధాన్యాన్ని తీసుకవచ్చినట్లయితే కమిషన్ దారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. తిరిగి మార్కెట్ 3న శుక్రవారం నాడు ఉదయం 5 గంటల నుండి 10 గంటల వరకు మాత్రమే ధాన్యాన్ని మార్కెట్‌కు అనుమతించి క్రయ విక్రయాలు జరుపుతామని తెలిపారు.




## ఆర్థికసాయం చేసిన యూత్ సభ్యులు

తిరుమలగిరి 01 (ప్రభాతవార్త)



మండలంలోని తాటిపాముల గ్రామానికి చెందిన కోమటి శ్రీను ఇటీవల మృతి చెందాడు. శ్రీను తల్లి సత్తమ్మకు అభ్యుదయ యువజన సమాఖ్య యూత్ సభ్యులు రూ.17 వేలు ఆర్థికసాయాన్ని బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కిషన్, రమేష్, అంజయ్య, యూత్ అధ్యక్షులు రేగుల మహేందర్, దయా యాదవ్, కోల మహేష్, సురేష్, కాంతయ్య, రాజు, కృష్ణ, అంజి, సంతోష్, ప్రవీణ్, సుత్తోజు రాజు, యాకన్న, ఉమేష్, నక్క మహేష్, పాక మహేష్, నక్క సురేష్, రేగుల మహేష్, హరీష్, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించాలి

కొండమల్లేపల్లి 01 (ప్రభాతవార్త)

రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో విక్రయించి మద్దతు ధర పొందాలని ఏడిఏ శ్రీలక్ష్మి అన్నారు. బుధవారం రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో మండలంలోని చిన్నఅడిశర్లపల్లి, బాబ్బ తండాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలను దళారీలకు ధాన్యం విక్రయించి మోసపోవద్దని సూచించారు. రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టి తాలు లేకుండా నాణ్యమైన ధాన్యం తేమ 17 శాతం ఉండే విధంగా కొనుగోలు కేంద్రాలకు తీసుకవచ్చి ఏ గ్రేడ్ ధాన్యాన్ని క్వింటాకు రూ. 2,203, బి గ్రేడ్ ధాన్యానికి రూ. 2,183 పొందాలన్నారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలుకు తెచ్చేటప్పుడు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్‌బుక్ జీరాక్స్‌లు తప్పనిసరిగా



తీసుకరావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఏవో సిద్దపంగా వెంకన్న, ఏఈఓలు సురేష్, అనంతలక్ష్మి, సైదులు, సిఈఓ తిరుపతిరెడ్డి, పాపిరెడ్డి, నరేష్, లక్ష్మణ్, హరి, మధునాయక్, రైతులు పాల్గొన్నారు.

## సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా

## సిఐ సత్యనారాయణ

మాడ్గులపల్లి, నవంబర్ 1 (ప్రభాతవార్త):



ఈనెల 30న జరుగనున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు మాడ్గులపల్లి మండలంలోని సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు మిర్యాలగూడ రూరల్ సిఐ సత్యనారాయణ తెలిపారు. బుధవారం నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలోని అభంగపురం, గజలాపురం, గ్యారకుంటపాలెం, నల్లగొండ నియోజకవర్గ పరిధిలోని చెర్వుపల్లి తదితర గ్రామాలల్లో అసెంబ్లీ ఎన్నికలను ప్రశాంతంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు సమస్యాత్మక గ్రామాలల్లో ఐటిబిపి సెక్షన్ ఫోర్స్‌తో కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాడ్గులపల్లి ఎస్‌ఐ నరేష్, ఏఎస్‌ఐ యాదగిరితో పాటు స్థానిక పోలీసులు ఐటిబిపి సెక్షన్ ఫోర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధిని చూసి ఓటు వేయండి: ఎమ్మెల్యే గాదరి కిషోర్

తుంగతుర్తి, నవంబర్ 1 (ప్రభాతవార్త):

అభివృద్ధిని చూసి ఓటు వేయాలని, బిఆర్ఎస్ అభ్యర్థి, తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ అనా న్నరు. బుధవారం మండలంలోని తూర్పుగూడెం, గానుగుబండ, కర్విరాల, కొత్తగూడెం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ సారథ్యంలో మరోసారి బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో ఉందని అన్నారు. నాటి బీడు భూములు నేడు పచ్చని పంట పొలాలు కనిపిస్తున్నాయని అన్నారు. గత పది సంవత్స రాలుగా అభివృద్ధి తప్ప హత్య రాజకీయాలకు తావు లేదని ఇది బిఆర్ఎస్ పార్టీ సాధించిన ఘనత అని అన్నారు. సాగునీరు, తాగునీరు లేక విద్యుత్ సౌకర్యం లేక అల్లాడుతున్న రైతాంగానికి కాళేశ్వరం జలాలు ఒక వరమన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా పరిషత్ చైర్మన్ గుజ్జ



దీపికయుగేందర్‌రావు, ఏఎంసి మాజీ చైర్మన్ పులుసు యాదగిరి, ఎంపిపి గుండగాని కవితరాములుగౌడ్, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, వైస్ ఎంపిపి మట్టపల్లి శ్రీశైలం, సర ్పంచ్‌లు నల్లు రామచంద్రరెడ్డి, గుజ్జ పులమ్మ, నకిరెకంటి విజయ్, వెలుగు వెంకన్న తదితరులున్నారు.

## ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుంది

మోటకొండూర్ (ప్రభాతవార్త):



ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో బీర్ల ఐలయ్య సమక్షంలో పలువురు నాయకులు మాజీ ఎంపీటీసీ బుగ్గ పర్వతాలు, భూమండ్ల రవి, గోగికార్ సందీప్, శీల అంజయ్య బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి బీర్ల ఐలయ్య కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ శాఖ అధ్యక్షులు అనంతుల నవీన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి శ్రీనివాస్, వార్డు సభ్యులు రేగు ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనంతుల ఎల్లారెడ్డి, భాస్కరుని రఘునాథరాజు, రేగు చంద్రశేఖర్, బాల్ల వెంకటేష్, ఎగ్గిడి వెంకటయ్య, గాజుల వెంకటేష్, బుగ్గ సత్యనారాయణ, భూమండ్ల ఇస్తారి, గండికోట శీను, వట్టిపల్లి మధు, వడ్డబోయిన శీను, సీస మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ అందుకున్న పున్న దామోదర్

భూదాన్ పోచంపల్లి (ప్రభాతవార్త):



భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రానికి చెందిన ఉపాధ్యాయుడు పున్న దామోదర్ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి తెలుగు సాహిత్యంలో డాక్టరేట్(పిహెచ్ పట్టా) సాధించాడు. తెలంగాణ సారస్వత పరిషత్ ప్రాచ్య కళాశాల ప్రిన్సిపాల్ ఉస్మానియా విశ్వవిద్యాలయం ఓరియంటల్ హెడ్ ఆఫ్ ద డిపార్ట్మెంట్ డాక్టర్ అజ్మీరా సిల్మా నాయక్ పర్యవేక్షణలో కాకాని చక్రపాణి కథలు-పరిశోధన అనే అంశంపై పరిశోధనలు చేసి ఓయూలోని తెలుగు శాఖకు తన సిద్ధాంత గ్రంధాన్ని సమర్పించాడు. ఇందుకుగాను అతడికి డాక్టరేట్ వచ్చింది. ప్రస్తుతం దామోదర్ వలిగొండ మోడల్ స్కూల్‌లో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. మంగళవారం జరిగిన ఓయూ 83 స్నాతకోత్సవం ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ రవీందర్, ముఖ్యఅతిథిగా డాక్టర్ శాంతను నారయణ్ సీఈఓ, ఎడిటిఓ ఐన్‌సియు ఎస్‌పి చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్నారు. పున్న దామోదర్ డాక్టరేట్ రావడం పట్ల పోచంపల్లిలోని ప్రముఖులు అభినందనలు తెలిపారు.

## ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంతవరకు ఎగ్జిట్ ఫోల్స్ నిర్వహించరాదు

### -జిల్లా కలెక్టర్ హనుమంతు

భువనగిరి, (ప్రభాతవార్త) :




ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఎలాంటి ఎగ్జిట్ ఫోల్స్ నిర్వహించరాదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జండగే తెలిపారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు జిల్లాలో నిర్వహించబడే ఎన్నికలకు సంబంధించిన ఎలాంటి ఎగ్జిట్ ఫోల్స్ నిర్వహించరాదని, అలాంటి వార్తలను ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రసారం గాని, ప్రింట్ మీడియాలో ప్రచురించడం గాని నిర్వహించరాదన్నారు. నవంబర్ 7వ తేదీ ఉదయం 7 గంటల నుండి 30వ తేదీ సాయంత్రం 6.30 గంటల వరకు ఎగ్జిట్ ఫోల్స్‌ను నిషేధించినట్లు ఆయన అట్టి ప్రకటనలో తెలియజేశారు.

## హాలియా ప్రిన్సిపాల్‌పై విచారణ

*హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 1:*

మహిళా లెక్చరర్‌ను లైంగికంగా వేదింపులకు గురి చేస్తున్నాడనే అరోపణలతో హాలియా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌పై ఫిర్యాదు అందడంతో బుదవారం వరంగల్ డీఐఈవో గోపాల్‌నాయక్ కళాశాలలో విచారణ చేపట్టారు. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్, ఐద్వా నాయకురాలు కారంపూడి ధనమ్మ ప్రిన్సిపాల్‌ను సర్వీస్ నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ విచారణ అదికారికి వినతి పత్రం సమర్పించారు. సదరు ప్రిన్సిపాల్ గత కొంత కాలంగా ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నాడని ఇప్పటికే విద్యాశాఖ మంత్రికి, కార్యదర్శికి ఫిర్యాదు చేశారని, ఇదే విషయంపై పోలీస్ స్టేషన్‌లో కూడా కేసు నమోదు అయిందని ఉన్నతాధికారులు నిపక్షపాతంగా విచారణ జరిపి కటిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో కూడా



విచారణ చేసిన అధికారులు తప్పుడు రిపోర్ట్‌లను ఉన్నతాధికారులకు సమర్పిస్తూ ప్రిన్సిపాల్‌ని రక్షిస్తున్నారని, మహిలా అధ్యాపకురాలికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామన్నారు. మహిళా అధ్యాపకులు పని చేయాలంటనే భయపడుతున్నారని వారు పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో జిల్లా ఉపాధ్యాక్షులు కోరే రమేస్, మండల కార్యదర్శి అలేటి చందు, దొసపాటి నవీన్, సంధ్య, కలాం, వంశీ, చరణ్, లోకేశ్వరీ, పూజిత, శ్రావణి, యామిని, చంద్రశేఖర్, అజాద్ తదితరులు పాల్గొన్నారు.




## కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడి చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి

*చౌటుప్పల్, నవంబర్ 1 ప్రభాతవార్త*



మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కత్తితో డాడి చేసి గాయపర్చిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు బిఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు నిరంజన్‌గౌడ్, ముత్యాల ప్రభాకర్‌రెడ్డిల ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ నాయకులు తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ మాదవరెడ్డి, ముప్పిడి శ్రీనివాస్, చిన్నం బాలరాజు, వెలువర్తి యాదగిరి, వేణు, నవీన్‌రెడ్డి, వెంకటేశం, సురేష్, లింగం తదితరులున్నారు.

# అభివృద్ధిని చూసి ఓటేయండి : పైళ్ల వనితా శేఖర్‌రెడ్డి

*బీబీనగర్, నవంబర్ 1 ప్రభాతవార్త*

నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చిన ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని మరోసారి గెలిపించి నియోజకవర్గంను అభివృద్ధిలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిపే విధంగా సహకరించాలని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి సతీమణి పైళ్ల వనితా కోరారు. మండలంలోని కొండమడుగు గ్రామంలో బుధవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రభుత్వ నిధులతో పాటు సొంత నిధులతో అన్ని రంగాల్లో అభివృది చేసిన ఘనత ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డికి దక్కుతుందన్నారు. సొంత లాభం కోసం పార్టీలు మారే వ్యక్తులను నమ్మవద్దన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చిందన్నారు. ప్రతి గడపకు, ప్రతి వ్యక్తికి ఏదో రకంగా ప్రభుత్వ పథకాలు చేరాయన్నారు. ఈసారి జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి పైళ్లను గెలిపించాలని కోరారు. భువనగిరి మరింత అభివృద్ధి జరిగాలన్నా పైళ్ల గెలుపుతోనే సాధ్యమౌతుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు, కార్యదర్శులు రాచమల్ల శ్రీనివాస్, చింతల సుదర్శన్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ చీర ఐలయ్య, గ్రామశాఖల అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్‌గౌడ్, నాయకులు గాదె కవిత, పిట్టల శ్యామల, వాకిటి శ్రీలత చంద్రశేఖర్‌రెడ్డి, చింతల మంజుల సుదర్శన్‌రెడ్డి, బాషబోయిన పెంటయ్య, ఇస్తారి, కడెం చంద్రశేఖర్, పంజాల రమేష్‌గౌడ్, వల్లగరం పాండు, చిన్నగల్ల అశోక్, జల్లి అంజయ య్య, మేకల మహేష్, పెంటబోయిన వేణు, దూసరి మహేష్‌గౌడ్, ఎండి.మున్నా, కడెం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని సంజీవయ్య కాలనీకి చెందిన పలువురు గోళి పింగల్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్‌గుప్తా, మండల కో-ఆప్షన్ సభ్యులు ఎండి.అక్బర్, ఉప సర్పంచు దస్తగిరి, పట్టణ అధ్యక్షులు నారగోని మహేష్‌గౌడ్, నరేందర్, కుశంగల గణేష్, పిట్టల శ్రీనివాస్ తదితరులున్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిక

*చౌటుప్పల్, నవంబర్ 1 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామానికి చెందిన 6వ వార్డు సభ్యులు దేప శ్యామ్‌సుందర్ తన 20 మంది అనుచరులతో కలిసి ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి, జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, మాజీ సర్పంచు పబ్బు రాజుగౌడ్‌ల సమక్షంలో బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో విజయ్, చేపూరి మహేష్, రాజేష్‌ఖన్నా, గౌస్, శేఖట్, సాయి, లింగస్వామి, జి.లింగస్వామి, శివకుమార్, మహేష్, శ్రీకాంత్, సాయి తదితరులున్నారు.

# రైతు కంట నీరు పెట్టించిన బిఆర్ఎస్ ప్రభుత్వం పతనం ఖాయం

*బీబీనగర్, నవంబర్ 1 ప్రభాతవార్త*

కరైతుల సంక్షేమాన్ని విస్మరించి కంట నీరు పెట్టించిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో పథకం తప్పదని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని రాయరావుపేట, జియాపల్లి, జియాపల్లి తండా, జమీలాపేట, మహదేవపురం గ్రామాల్లో బుధవారం ఇంటింటి ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ చేయలేదని, రైతు సంక్షేమాన్ని విస్మరించిదన్నారు. బిసి బందు కేవలం బిఆర్ఎస్ కార్యకర్తలకే ఇచ్చారని, ఎక్కడా డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇచ్చిన దాఖలాలు లేవని, స్థానిక ఎమ్మెల్యేకు రెండు సార్ల అవకాశం ఇచ్చినా చేసింది ఏమి లేదన్నారు. అబద్దపు మాటలు చెప్పి ఎన్నాళ్లు గడుపుతారన్నారు. ఎస్టీ రిజరేషన్ అమలు చేయలేదన్నారు. గత ఎన్నికల్లో తాను ఓటమి పాలైన ప్రజల కోసమే పనిచేశానని, కోవిడ్ వంటి కష్ట కాల సమయంలో ప్రజలకు అందుబాటులో ఉండి వారికి సేవలు అందించానన్నారు. ఎయిమ్స్ కోసం సాగునీటి కాలువలపై ఓసి రక్షణ కోసం తాను పోరాటం చేసినట్లు తెలిపారు. ఒక్కసారి అవకాశం ఇస్తే భువనగిబీని మరింత అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ మాజీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ జెడ్పీటిసి సందిగారి బస్వయ్య, పోటోళ్ల శ్యామ్‌గౌడ్, మండల పార్టీ అధయ క్షులు



సుర్కంటి సత్తిరెడ్డి, నాయకులు తంగెళ్లిపల్లి రవికుమార్, సుర్వి వేణు, చెరుకు అచ్చయ య్యగౌడ్, బండారు ఆగమయ్య, గోళి నరేందర్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, నిఖిల్‌రెడ్డి, బసవయ్య, ప్రభాకర్, జహంగీర్, పెంటయ్య, మందడి వెంకట్‌రెడ్డి, రాములు, రాజేందర్, సతీస్ తదితరులున్నారు. రాయరావుపేట గ్రామానికి చెందిన పలువురు కుంభం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## ముమ్మరంగా కేసిఆర్ బరోసా పథకాలపై ఇంటింటి ప్రచారం

*చౌటుప్పల్, నవంబర్ 1 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలం, మున్సిపాలిటీలోని వాడ వాడలో బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న కేసిఆర్ బరోసా పథకాలకు విస్తృత ప్రచారం కల్పిస్తూ బుధవారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. దండుమల్కాపురంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నిరంజన్‌గౌడ్ ఆద్వర్యంలో ఇంటింటి ప్రచారం చేపట్టగా, రత్నానగర్‌లో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, పట్టణంలోని పలు వార్డుల్లో పట్టణ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు బొడిగె శోభ బాలక్రిష్ణ, తాడూరి శిరీష పరమేష్, సుల్తాన్ రాజు, ఆలె నాగరాజు తదితరులు పాల్గొని వారి వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.



## కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

*సంస్థాన్‌నారాయణపురం, నవంబర్ 1 ప్రభాతవార్త*



ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కత్తితో డాడి చేసి గాయపర్చిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ బండ మమతకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కత్తుల లక్ష్మయ్య, సింగిల్‌విండో చైర్మన్ జక్కిడి జంగారెడ్డి తదితరులున్నారు.

## అట్టాహాసంగా అమ్మా..నాన్న అనాధ ఆశ్రమం నూతన భవన ప్రారంభోత్సవం

*చౌటుప్పల్, నవంబర్ 1 ప్రభాతవార్త*



చౌటుప్పల్ పట్టణంలో వలిగొండ రోడ్డులో నూతనంగా నిర్మించిన అమ్మా..నాన్న అనాధ ఆశ్రమం శాశ్వత భవన సముదాయాన్ని బుధవారం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడి రాజు ప్రారంభించారు. ఆశ్రమంలోని ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ అనాధలకు సేవ చేయడం పూర్వజన్మ సుకృతమన్నారు. నిస్వార్థంగా సేవ చేస్తున్న ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు శంకర్‌ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నూతన భవన నిర్మాణానికి సహకరించిన

## రైతు కంట నీరు పెట్టించిన బిఆర్ఎస్ ప్రభుత్వం పతనం ఖాయం : కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి





బీబీనగర్, నవంబర్ 1 ప్రభాతవార్త : కర్షకుల సంక్షేమాన్ని విస్మరించి కంట నీరు పెట్టించిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో పతకం తప్పదని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని రాయరావుపేట, జియాపల్లి, జియాపల్లి తండా, జమీలాపేట, మహదేవపురం గ్రామాల్లో బుధవారం ఇంటింటి ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ చేయలేదని, రైతు సంక్షేమాన్ని విస్మరించిదన్నారు. బిసి బందు కేవలం బిఆర్ఎస్ కార్యకర్తలకే ఇచ్చారని, ఎక్కడా డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇచ్చిన దాఖలాలు లేవని, స్థానిక ఎమ్మెల్యేకు రెండు సార్ల అవకాశం ఇచ్చినా చేసింది ఏమి లేదన్నారు. అబద్ధపు మాటలు చెప్పి ఎన్నాళ్ల గడుపుతారన్నారు. ఎస్టీ రిజరేషన్ అమలు చేయలేదన్నారు. గత ఎన్నికల్లో తాను ఓటమి పాలైన ప్రజల కోసమే పనిచేశానని, కోవిడ్ వంటి కష్ట కాల సమయంలో ప్రజలకు అందుబాటులో ఉండి వారికి సేవలు అందించానన్నారు. ఎయిమ్స్ కోసం సాగునీటి కాలువలపై ఓసి రక్షణ కోసం తాను పోరాటం చేసినట్లు తెలిపారు. ఒక్కసారి అవకాశం ఇస్తే భువనగిరిని మరింత అభివృద్ధి చేసి చూపిస్తాన న్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ మాజీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ జెడ్పీటిసి సందిగారి బస్వయ్య, పోటోళ్ల శ్యామ్‌గౌడ్, మండల పార్టీ అధయ క్షులు సుర్కంటి సత్తిరెడ్డి, నాయకులు తంగెళ్లపల్లి రవికుమార్, సుర్వి వేణు, చెరుకు అచ్చయ గౌడ్, బండారు ఆగమయ్య, గోళి నరేందర్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, నిఖిల్‌రెడ్డి, బసవయ్య, ప్రభాకర్, జహంగీర్, పెంటయ్య, మండడి వెంకట్‌రెడ్డి, రాములు, రాజేందర్, సతీష్ తదితరులున్నారు. రాయరావుపేట గ్రామానికి చెందిన పలువురు కుంభం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## ప్రజా ఆశీర్వాద సభ విజయవంతంపై కృతజ్ఞతలు

### మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు



మిర్యాలగూడ, నవంబర్ 1 ప్రభాతవార్త : మిర్యాలగూడ నియోజకవర్గం బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం స్థానిక ఎన్ఎస్‌పి క్యాంపులో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభ విజయవంతం కావడం పట్ల మిర్యాలగూడ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు పాల్గొన్న ఈసభలో నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన పార్టీ శ్రేణులతో పాటు పట్టణంలోని పలు వార్డుల్లోని ప్రజలంతా పాల్గొని ఆశేష ప్రజావాణికి, అందుకు సహకరించిన స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ అనుబంధ సంఘాల బాధ్యులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## అర్హులు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్ ఎస్. వెంకటరావు

### ఎపిక్ కార్డుల పంపిణీ



సూర్యాపేట, నవంబర్ 1, ప్రభాతవార్త: జిల్లాలో అర్హత ఉన్న ఓటరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్‌రావు అన్నారు. బుధవారం స్థానిక హెడ్ పోస్టు ఆఫీస్‌లో ఎపిక్ కార్డుల పంపిణీని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు ఒక వజ్రాయుధమని అర్హత ఉన్న ఓటరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అక్టోబర్ రెండో వారంలో 48,544 కార్డులు అలాగే చివరి వారంలో 23,569 మొత్తం 72,113 ఎపిక్ కార్డులు అందించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా మరో 34,180 కార్డులు వచ్చే శనివారం లోపు త్వరలో పోస్టల్ శాఖ ద్వారా అందించనున్నట్లు తెలిపారు. మొత్తం 1,06,293 మంది అర్హులు ఎపిక్ కార్డులు సద్వినియోగం చేసుకోనున్నారని కలెక్టర్ తెలిపారు. ,,,

## అభివృద్ధిని చూసి ఓటేయండి : పైళ్ల వనితా శేఖర్‌రెడ్డి



బీబీనగర్, నవంబర్ 1 ప్రభాతవార్త : నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చిన ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని మరోసారి గెలిపించి నియోజకవర్గంను అభివృద్ధిలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిపే విధంగా సహకరించాలని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి సతీమణి పైళ్ల వనితా కోరారు. మండలంలోని కొండమడుగు గ్రామంలో బుధవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు నియోజకవర్గంలో ప్రభుత్వ నిధులతో పాటు సొంత నిధులతో అన్ని రంగాల్లో అభివృది చేసిన ఘనత ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డికి దక్కుతుందన్నారు. సొంత లాభం కోసం పార్టీలు మారే వ్యక్తులను నమ్మవద్దన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చిందన్నారు. ప్రతి గడపకు, ప్రతి వ్యక్తికి ఏదో రకంగా ప్రభుత్వ పథకాలు చేరాయన్నారు. ఈసారి జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి పైళ్లను గెలిపించాలని కోరారు. భువనగిరి మరింత అభివృద్ధి జరిగాలన్నా పైళ్ల గెలుపుతోనే సాధ్యమౌతుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు, కార్యదర్శులు రాచమల్ల శ్రీనివాస్, చింతల సుదర్శన్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ చీర ఐలయ్య, గ్రామశాఖల అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్‌గౌడ్, నాయకులు గాదె కవిత, పిట్టల శ్యామల, వాకిటి శ్రీలత చంద్రశేఖర్‌రెడ్డి, చింతల మంజుల సుదర్శన్‌రెడ్డి, బాషబోయిన పెంటయ్య, ఇస్తారి, కడెం చంద్రశేఖర్, పంజాల రమేష్‌గౌడ్, వల్లగరం పాండు, చిన్నగల్ల అశోక్, జల్లి అంజయ్య, మేకల మహేష్, పెంటబోయిన వేణు, దూసరి మహేష్‌గౌడ్, ఎండి.మున్నా, కడెం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని సంజీవయ్య కాలనీకి చెందిన పలువురు గోళి పింగల్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్‌గుప్తా, మండల కో-ఆప్షన్ సభ్యులు ఎండి.అక్బర్, ఉప సర్పంచ దస్తగిరి, పట్టణ అధ్యక్షులు నారగోని మహేష్‌గౌడ్, నరేందర్, కుశంగల గణేష్, పిట్టల శ్రీనివాస్ తదితరులున్నారు.





## భువనగిరి బరిలో

## కొనపురి కవిత..?



భువనగిరి, ప్రభాతవార్త : ఎన్నికల నేపథ్యంలో ప్రధాన రాజకీయ పార్టీల్లో అనేక ట్విస్టులు ఉత్పన్నమవుతున్నాయి. బీఆర్ఎస్ పార్టీ జిల్లా మహిళా నాయకురాలు, మాజీ నక్సలైట్ బీఆర్ఎస్ సభ్యుడు కొనపురి సాంబశివుడు, అలియాస్ కొనపూర రాములు భార్య వలిగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ కొనపురి కవిత ప్రజాసంఘాల అభ్యర్థిగా భువనగిరి బరిలో ఉండాలనే యోచనలో ఉన్నట్లు తెలుస్తుంది. 70 శాతం బీసీ వర్గాలు ఉన్న భువనగిరి నియోజకవర్గంలో వర్గాలు దశాబ్దాల తరబడి ఎమ్మెల్యేగా గెలుస్తున్నారని ఈ సారి ప్రజాసంఘాల అభ్యర్థిగా బరిలో ఉండాలని ఆ వర్గాల ద్వారా తెలిసింది. ఆమెను బరిలో దించడానికి సామాజిక వర్గాలన్ని సమాయత్తమవుతున్నాయి. ఈ విషయంపై ప్రభాతవార్త ఆమెను వివరణ కోరగా తనను ఎన్నికల్లో నిలబడతామని ప్రజాసంఘాలు, కులసంఘాలు అడుగుతున్న మాట వాస్తవమేనని, తాను కూడా నిర్ణయం తీసుకోవడానికి తన అనుచరులతో సమావేశం కానున్నట్లు తెలిపింది. తెలంగాణ రాష్ట్రం కోసం తమ కుటుంబానికి చెందిన కొనపురి సాంబశివుడు అలియాస్ రాములు ఎంతో త్యాగం చేశారని, వారి సేవలను పార్టీ సరిగ్గా గుర్తించకుండా తమకు న్యాయం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సామాజిక వర్గాలకు న్యాయం జరగడం లేదని, ఈ నేపథ్యంలో తనను ఎమ్మెల్యేగా పోటీ చేయాలని ప్రజాసంఘాలు కోరుతున్నాయన్నారు. త్వరలో ఒక నిర్ణయం తీసుకుంటామన్నారు.

## బహిరంగంగా మద్యం తాగడం నేరం

### జిల్లా ఎస్పీ రాహుల్‌హెగ్డే



సూర్యాపేట, నవంబర్ 1, ప్రభాతవార్త: బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగడం నేరం, సమాజంలో సామాజిక బాధ్యత లేకుండా ప్రవర్తిస్తే పట్టణ న్యూసెన్స్ కేసులు తప్పవని, ఇలాంటి వారిపై గత మూడు నెలలుగా 1350 కేసులు నమోదు చేయడం జరిగిదని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే తెలిపారు. పట్టణ, మండల శివారు ప్రాంతాలు, నిర్మానుష్య ప్రాంతాలపై నిఘా కట్టుదిట్టం చేశామని అన్నారు. పాఠశాలల్లో మద్యం సేవించడం అత్యంత నేరం అన్నారు. మద్యం త్రాగడం, పార్టీలు నిర్వహించడం, జూదం లాంటి వాటిని కట్టడి చేస్తున్నాము, ఎవరైనా సాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే అలాంటి వారి సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.